01ATP08F_01ATP08F.qxd 08-03-2024 PM 11:35 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

శనివారం 09 మార్చి 2024 పేజీలు : 04

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సుధాకర్ గెలుపే లక్ష్యం

- ప్రచారం ప్రారంభించిన సిడబ్ల్యూసి మెంబర్ రఘువీరారెడ్డి

మడకశిర టౌన్, మార్చి 8 ప్రభాతవార్త

మడకశిర మండల పరిధిలోని గోవిందపురం గ్రామ పంచాయితీలో శ్రీ కావేలమ్మ దేవికి ప్రత్యేక పూజలు చేయించి తల్లి ఆశీర్వాదంతో మడకశిర కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుధాకర్

మిగతా 3 లో...

అనంతపురం, హిందూపురం లోక్‌సభ స్థానాలను అడుగుతున్న బిజెపి

- కొలిక్కి రాని పొత్తులు - వేడెక్కిన ఢిల్లీ రాజకీయాలు

అనంతపురం, మార్చి 8 ప్రభాతవార్త బ్యూరో

తెలుగుదేశం, జనసేన కూటమి బిజెపితో పొత్తుల కోసం ఢిల్లీలో టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మకాం వేశారు. పొత్తులు కొలిక్కి రాలేదు. శనివారం ఉదయం బిజెపి కేంద్ర మంత్రి అమిత్‌షాతో టిడిపి, జనసేర అధినేతలు చర్చించే అవకాశముందని ఈ చర్చల్లో బిజెపికి సీట్లెన్నిస్తారో, ఏ స్థానాలిస్తారన్నది ఉత్కంఠతకు తెర పడే అవకాశం కనిపిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో 8 నుంచి 10 లోక్ సభ స్థానాల్లో బిజెపి మిగతా 3 లో...

డ్రైవింగ్ రాని జగన్‌కు స్టీరింగ్ ఇచ్చి రాష్ట్రం అతలాకుతలం

- అవినీతి ఆనకొండ ఎమ్మెల్యే దుద్దుకుంట - మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

శంఖారావం సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

కొత్తచెరువు, మార్చి 08, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ పరిపాలన పగ్గాలు చేపట్టిన ముఖ్యమంత్రి జగన్ డ్రైవింగ్ రాని డ్రైవర్‌గా స్టీరింగ్‌ను పట్టుకొని రాష్ట్రాన్ని అతలాకుతలం చేస్తూ రాష్ట్ర అభివృద్ధి 50 సంవత్సరాలు వెనక్కు వెళ్ళేందుకు కారకుడయ్యాడని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం కొత్తచెరువులో జరిగిన శంఖారావం సభలో పల్లె ప్రసంగిస్తూ స్థానిక ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తన శిష్యుడే అయినప్పటికీ అవినీతి ఆనకొండగా మారిపోయాడని, బ్యాంకులకు రూ.1670 కోట్లకు టోకరా వేశాడని, ప్రశాంతంగా ఉండే పుట్టపర్తిని మాఫియా రాజ్యంగా మార్చిన ఘనత ఈ ఎమ్మెల్యేకే దక్కుతుందన్నారు. రాబోయే ఎన్నికలలో ఈయనకు తగిన గుణపాఠం చెప్పాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. తాను పుట్టపర్తి నియోజకవర్గం నుండి ఓడినా, గెలిచినా ఒక్కడి ప్రజలనే తన కుటుంబీకులుగా చేసుకొని సేవలు అందిస్తున్నానన్నారు. గత 5 యేళ్ళ పాలనలో రాష్ట్ర ప్రజలకు నరకంచూపిన నరకాసురుడు జగన్ అన్నారు. ఈ రాక్షసుని పాలనలో ఎస్‌సి, ఎస్‌టి, బిసిలతో పాటు ఏ వర్గం ఆనందంగా లేరన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద శాడిస్టు, సైకో ఎవరైనా ఉన్నారంటే అతను జగనే అన్నారు. దేశంలో రాజధానిలేని రాష్ట్రం ఏదైనా ఉందంటే అది ఒక్క ఆంధ్రప్రదేశ్‌యేనని, ఒక్క రాజధాని కట్టలేని జగన్ మూడు రాజధానులు కడతాడంటే నమ్మాలా? అంటూ ప్రశ్నించారు. పన్నులమీదు పన్నులు వేస్తూ ప్రజల నడ్డివిరుస్తూ వారి జీవితాలను అతలాకుతలం చేస్తున్న ఘనుడు జగన్ అన్నారు. మహిళలకు సంబంధించి 2500 కోట్ల అభయ హస్తం నిధులు, ఉద్యోగుల పిఎఫ్ నిధులు, పంచాయతీలకు కేంద్రం వేసిన వేల కోట్ల నిధులు మాయం చేసిన ఘనత కూడా జగన్‌కే దక్కుతుందన్నారు. అనంతపురం జిల్లాకు కియా, హంద్రీనివా రెండు వరాలను చంద్రబాబు ఇచ్చి ఈ ప్రాంత వాసులను ఆదుకున్న మహానేత అన్నారు. 193 చెరువులకు నీరుఅందిస్తామని చెప్పుకొని కల్లిబొల్లి కబుర్లతో కాలం గడిపేశారని, తెదేపా అధికారంలోకి రాగానే 193 చెరువులకు నీరు అందించాల్సిన ఆవశ్యకతను లోకేష్ దృష్టికి తీసుకెళ్ళారు. తన తల్లి, చెల్లికే న్యాయం చేయలేని జగన్ ప్రజలకేమి న్యాయం చేస్తాడని ఎద్దేవా చేశారు. మన ప్రభుత్వం వచ్చాక పుట్టపర్తిని టూరిజం సెంటర్‌గా అభివృద్ధి చేయాలని, పరిశ్రమలు మిగతా 3 లో...

సూపర్‌సిక్స్ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళండి

- ఉమ్మడి 'అనంత' జిల్లా అంటే ప్రత్యేక అభిమానం
- తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్



శంఖారావం సభలో రెడ్‌డైరీ చూపుతూ మాట్లాడుతున్న నారాలోకేష్ బాబు

నారాలోకేష్‌తో ఐక్యత చాటుతున్న తెదేపా,జనసేన నేతలు

శ్రీసత్యసాయిజిల్లా, మార్చి 08, ప్రభాతవార్త ప్రతినిధి:

తెలుగుదేశం-జనసేన పార్టీలు సంయుక్తంగా ప్రకటించిన సూపర్ సిక్స్, బాబుష్యూరిటీ-భవిష్యత్ గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళి పార్టీ విజయానికి దోహదపడే విధంగా నాయకులు, కార్యకర్తలు నిర్వరామంగా కృషి చేయాలని తెదేపా జాతీయ ప్రదాన కార్యదర్శి నారాలోకేష్ పేర్కొన్నారు. శుక్రవరాం శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తినియోజకవర్గంలోని కొత్తచెరువులో ఏర్పాటు చేసిన 'శంఖారావవం' సభలో ఆయన కార్యకర్తలు, ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, తెదేపా ఆవిర్భావం నుండి ఉమ్మడి అనంతపురం జిల్లా అంటే తమ కుటుంబానికి ఏనలేని ప్రేమ అన్నారు. పార్టీ వ్యవస్థాపకులైన తన తాత స్వర్గీయ ఎన్.టి.రామారావు హిందూపురం నుండి తొలిసారిగా పోటీ చేశారని, తమ కుటుంబ సభ్యులు అనాదిగా అక్కడి నుండి పోటీ చేస్తూ గెలుస్తున్నా మన్నారు. ప్రధాన మంత్రి ఇందిరగాంధీ గతంలో ఎన్‌టిఆర్ ప్రభుత్వాన్ని భర్తరఫ్ చేసిన సమయంలో కొత్తచెరువు నుండే ఉద్యమం ప్రారంభమైందన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లానుండి తమ పార్టీ అధికారం చేపట్టినప్పుడల్లా అత్యధిక సీట్లు అందిస్తూ వచ్చారని, మంచి చేస్తే ఉమ్మడి అనంతపురం జిల్లా వాసులు ఆదరిస్తారని, తప్పు చేసే వారికి తాట తీస్తారన్నారు. 'ప్రపంచ వ్యాప్తంగా 'లవ్ ఆల్...సర్వ్ ఆల్' మిగతా 4 లో...

శంఖారం సభకు హాజరైన తెదేపా శ్రేణులు

జనంలో అనంత వెంకటరామిరెడ్డికి అనూహ్య స్పందన

- వైసీపీ క్యాడర్‌లో జోష్ - ఇంటింటికీ వెళ్లి ప్రచారం - ఎప్పుడూ జనం మధ్య ఉండటమే కారణమా..

వార్డుల్లో ఇంటింటికీ తిరిగి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే దృశ్యాలు

అనంతపురం, మార్చి 8 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం అర్బన్ స్థానానికి సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న సీనియర్ వైసీపీనేత అనంత వెంకటరామిరెడ్డికి జనంలో అనూహ్య స్పందన కనిపిస్తోంది. ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేసినప్పుడు ఏ వీధికి వెళ్లినా ప్రజల నుంచి ఆదరణ కనిపిస్తోంది. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ చొరవ చూపుతూ రావడం వారికి కష్టం వచ్చినా నష్టం వచ్చినా వారి వెన్నంటే ఉండటమే ఇందుకు కారణమని పరిశీలకులు భావిస్తున్నారు. జనవరి 27వ తేది నుంచి ఎన్నికల ప్రచారం అనంతపురం నగరంలో ప్రారంభించారు. మొదట మురికి వాడలపై దృష్టిపెట్టి ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తూ వస్తున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత ఇళ్లిళ్లూ తిరగడం కష్టంగా ఉంటుం దన్న భావనతో ముందుగానో ఇంటింటికీ తిరిగి ఒకవైపు వారి సమస్యలను పరిష్కరించేందుకు మరోవైపు ప్రభుత్వం చేసిన సంక్షేమ కార్యక్రమా లను వివరించేందుకు యత్నిస్తున్నారు. ఈ సంద ర్భంగా ప్రజల నుంచి మంచి స్పందన వస్తుండ టంతో వైసీపీ నాయకులు, కార్యకర్తల్లో ఆనందం వ్యక్తం అవుతోంది. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో వైసీపీ ప్రభుత్వం ప్రతి ఇంటికి ఏదో విధంగా లబ్ది చేకూరే విధంగా యత్నించడంతో ఆ ప్రభావం తాము ప్రజల వద్దకు వెళ్లినప్పుడు స్పష్టంగా కనిపిస్తోందని వైసీపీ నేతలు చెబుతు న్నారు. గురువారం అనంతపురం నగరంలోని 4, 5 రోడ్లలో ఇంటింటికీ తిరిగి వైసీపీకి ఓట్లు వేయాలని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అభ్యర్థించారు. వైసీపీ హయాంలో చేసిన అభివృద్ధి కార్యక్రమా లను వైసీపీ హయాంలో అనంతపురంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాల బ్రోచర్లను కూడా వారికి అందించారు. ఎమ్మెల్యే వెంట పలువురు వైసీపీ నాయకులు, కార్పోరే టర్లు, వైసీపీ క్రియాశీలక కార్యకర్తలు ఉత్సాహం గా పాల్గొనడం కనిపించింది. అనంత వెంకటరా మిరెడ్డి తండ్రి దివంగత అనంత వెంకటరెడ్డి రెండుఎంపిగా, రెండుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎమ్మెల్సీగా పనిచేసి రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరించారు. తాను నైతిక విలువలను పాటిస్తూ తన కుమారులు కూడా నైతిక విలువలను పాటించే విధంగా ప్రోత్సహించారు. సిట్టింగ్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి కూడా 1996,1998, 2004, 2009లో నాగులుసార్లు ఎంపిగా గెలుపొంది ప్రజల్లో, పార్టీ కార్యకర్తల్లో మంచి పేరు సంపాదించారు. ముఖ్యంగా ఎంపిగా పని చేసినప్పుడు అనంతపురం పట్టణంలో రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల ఉద్యోగస్తులతో మంచి సంబందాలు కొనసాగించ డం ఒక ఎత్తు అయితే అనంతపురం పట్టణంపై మంచి పట్టు ఉండటం కూడా మరోకారణం అని చెప్పవచ్చు. ఈ నేపథ్యంలో 2019 ఎన్నికల్లో మొదటిసారి వైసీపీ తరుపున ఎమ్మెల్యేగా పోటీ చేసి అనంతపురం అర్బన్‌స్థానం నుంచి వైసీపీ తరుపున అనంత వెంకటరామిరెడ్డి గెలుపొందా రు. 2024 ఎన్నికల్లో కూడా వైసీపీ తరుపున పోటీ చేయబోతున్నారు. అనంత వెంకట రామిరెడ్డి పేరును అధికారికంగా ప్రకటించడమే తరువాయి అని చెప్పవచ్చు. అనంతపురం అర్బన్‌స్థానం కోసం వైసీపీ తరుపున ఇద్దరు ముగ్గురు నాయకులు ఆశించినప్పటికీ వైసీపీ అధిష్టాన వర్గం అన్ని కోణాల్లో పరిశీలించి అనంత వెంకటరామిరెడ్డి అభ్యర్థిత్వం వైపే మొగ్గ చూపిస్తోంది. అనంత వెంకటరామిరెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఒకవైపు అభివృద్ధి కార్యక్రమాలపైన దృష్టి పెడుతూ మరోవైపు ప్రజలకు కష్టాలు వచ్చినప్పుడు తనదైన శైలిలో స్పందించి శబాష్ అని పించుకున్నారు. రెండు సార్లు కరోనా వైరస్ వచ్చినప్పుడు చాలా మంది నేతలు ధైర్యంగా మిగతా 4 లో...

వంద పడ'కల'..! నెరవేరింది ఇలా..!

- ప్రజాకాంక్ష నెరవేర్చిన శుభదినమన్న ఎమ్మెల్యే పెద్దారెడ్డి - అభివృద్ధి కారకులెవరో..కంటకులెవరో గమనించాలని వ్యాఖ్య

వంద పడకల ఆసుపత్రిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రి, మార్చి 8, ప్రభాతవార్త:

తాడిపత్రి ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన ఈ రోజు ఎంతో శుభదినమని, ఎన్నో ఏళ్లుగా తాడిపత్రి ప్రజలకు కలగా మిగిలిన వంద పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేయడం చాలా సంతోషంగా ఉందని తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. స్థానిక ప్రాంతీయ వైద్యశాల ఆవరణంలో 100 పడకల ఆసుపత్రిని గురువారం ఆనందోత్సాహాల మధ్యన ఆయన ప్రారంభించారు. తాడిపత్రి ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడానికి తమ ప్రభుత్వం రూ. 24 కోట్లు నాబార్డు నిధులు వెచ్చించి ఈ ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేసిందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తాడిపత్రిలో వైఎస్సార్ ప్రభుత్వ జెండా ఎగిరిన తర్వాతనే కలగానే మిగిలిన 100 పడకల ఆసుపత్రి నిర్మాణం రూపు దిద్దుకుందని ఆయన అన్నారు. మేము చేపట్టిన ఆసుపత్రి నిర్మాణాన్ని అడ్డుకోవడానికి కాంట్రాక్టర్‌ను బెదిరించడం, ఆసుపత్రి వద్దకు వచ్చి ఏదో రూపంలో అడ్డంకులను సృష్టించడం తన దినచర్యగా పెట్టుకున్న మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి చేపట్టిన ఎన్నో అడ్డంకులను దాటుకొని ఈ వంద పడకల ఆసుపత్రిని పూర్తి చేశామని ఆయన అన్నారు. నాడు-నేడు కింద జూనియర్ కళాశాల ప్రహరీ నిర్మాణం చేపడుతుంటే కోర్టుకు పోయి స్టే తీసుకురావడం, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నిర్మాణం చేపడితే స్టే తీసుకురావడం, రవాణా శాఖ కార్యాలయం నిర్మిస్తే స్టే తీసుకురావడం, వేసవి కాలంలో తాగునీటి ఎద్దడి రాకుండా పెన్నానదిలో చర్యలు చేపడుతుంటే అడ్డుకోవడం వంటి సంఘటనలను గమనిస్తే అభివృద్ధి కారకులెవరో..అభివృద్ధి కంటకులెవరో ప్రజలకు తెలుస్తుందని ఆయన పేర్కొన్నారు. తాడిపత్రిలో చేపట్టిన వంద పడకల ఆసుపత్రిని, టిడ్కో ఇళ్ల నిర్మాణాలను, జగనన్న కాలనీలను చూసి అభివృద్ధి అంటే ఇదేనని పట్టణవాసులు చర్చించుకోవడం జరుగుతోందని ఆయన తెలిపారు. 700కు పైగా ఓపీ ఉండే తాడిపత్రి ఆసుపత్రి ఎన్నో ఏళ్లుగా అవస్థల మధ్యన సేవలు అందిస్తుండటం స్థానిక ప్రజలకు తెలియంది కాదని ఆయన అన్నారు. ప్రస్తుతం ఈ వందపడకల ఆసుపత్రి వినియోగంలోకి రావడంతో పాటు గుండెపోటుకు గురైన వ్యక్తులకు వినియోగించడానికి రూ. 40 వేలు ఖరీదైన ఇంజక్షన్ కూడా అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు. గతంలో మిగతా 3 లో...

ఆశావాహుల ఆశలు అడియాశలేనా..!

- అనూహ్యంగా తెరపైకి గుమ్మనూరు జయరాం - టికెట్‌పై ఆశలు పెట్టుకున్న ఆ నలుగురి పరిస్థితి ఏంటి ?

మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్

పెరుమాళ్ల జీవానందరెడ్డి

పత్తి హిమబిందు

వెంకటశివుడుయాదవ్

గుంతకల్లు, మార్చి 8 ప్రభాతవార్త

త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలు గుంతకల్లు నియోజకవర్గం ముఖచిత్రంలో కాకరేపుతున్నాయి. ఎప్పటిలాగే ఇక్కడి తెలుగుదేశం పార్టీలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం పేరు అనూహ్యంగా తెరపైకి రావడంతో వాతావరణం వేడెక్కింది. ప్రధానంగా మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ వర్గీయులు గుమ్మనూరు జయరాం రాకను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. పార్టీలో చేరినప్పటి నుండి నేటి వరకు పేకాట మాజీ మంత్రి మాకొద్దంటూ ఆందోళనలు, నిరసనలు చేస్తున్నారు. పార్టీని నమ్ముకుని పార్టీ కార్యక్రమాలు తూచా తప్పకుండా అమలు చేస్తూ గుంతకల్లు నియోజకవర్గాన్ని రాష్ట్రంలో 20వ స్థానంలో నిలిపిన జితేంద్రగౌడ్‌కే టికెట్ కేటాయిం చాలని ఆయన వర్గీయులు పట్టుబడుతున్నారు. గుమ్మనూరుకు టికెట్ ఇస్తే ఓడిస్తామని కూడా అధిష్టానానికి హెచ్చరికలు పంపుతున్నారు. అలాగే పామిడి మండలానికి చెందిన పెరుమాళ్ల జీవానందరెడ్డి కూడా టికెట్ ఆశిస్తున్న వారిలో వున్నారు. 2014 ఎన్నికల తరువాత ఆయన వైసిపి నుండి టిడిపిలోకి చేరి 2019 ఎన్నికల్లో టికెట్ ఆశించి భంగపడ్డాడు. పిజెఆర్ ట్రస్ట్ పేరుతో పలు సేవా కార్యక్రమాలతో పాటు చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని దీక్ష బూని అధిష్టానం దృష్టిని ఆకర్షించారు. అదేవిధం గా గుంతకల్లు పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యురాలు డాక్టర్ పత్తి హిమబిందు 2014 ఎన్నికల సందర్భంగా క్రియాశీలక సభ్యురాలిగా టిడిపిలో చేరి 2019లో టికెట్ ఆశించి నిరాశ చెందారు. ఆమె పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ పలు సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజలను ఆకట్టుకుంటున్నారు. ఆమె పెద్దనాన్న కీర్తిశేషులు పత్తి రాజగోపాల్ 1983లో నందమూరి తారకరామారావు పిలుపు మేరకు పార్టీలోచేరి భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొం దారు. నాటినుండి వారి కుటుంబం చంద్రబాబుకు సన్నిహితంగా వుండడంతో హిమబిందుకు టికెట్ వస్తుందని ఆశిస్తున్నారు. వారితో పాటు గుత్తి మండలానికి చెందిన వెంకటశివుడుయాదవ్ కూడా టికెట్ రేస్‌లో వున్నాడు. ఆయన పార్టీ అనుమతితో గత ఏడాది కాలంగా గుంతకల్లులో అన్న క్యాంటీన్ పేరుతో 5 రూపాయలకే భోజనం అందచేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. వైసిపిలో మంత్రిగా వుంటూ ఇటీవల పార్టీకి, మంత్రి పదవికి గుమ్మనూరు జయరాం రాజీమానా చేసి టిడిపిలో చేరారు. అయితే పార్టీలో చేరకముందు నుండే గుంతకల్లు టికెట్‌ను గుమ్మనూరు జయరాంకు కేటాయిస్తున్నట్లు ఊపందుకుంది. పార్టీలో చేరాక ప్రచారానికి మరింత బలం చేకూరింది. తనకు పెద్దాయన చంద్రబాబు మాట ఇచ్చారని ఆయనే స్వయంగా మీడియా ముందు చెప్పడంతో గుంతకల్లు టికెట్ దాదాపు ఖాయమన్న వార్తలు చక్కర్లు కొట్టాయి. నియోకవర్గంలోని బిసి వాల్మీకి నాయకులతో గుమ్మనూరు జయరాం రహస్య మంతనాలు జరుపుతున్నట్లు సమాచారం. వీటన్నింటితో పాటు గుంతకల్లు, గుత్తి, పామిడి మండలాల్లో ఇళ్లను కార్యాలయాలను గుమ్మనూరు బ్రదర్స్ అద్దెకు తీసుకుంటుండడంతో ఆశావాహుల ఆశలు అడియాశలేనా అన్న సందేహాలు లేకపోలేదు. అధినేతలు హామీ ఇవ్వకుంటే ఇన్ని కార్యక్రమాలు చేసేవారు కాదేమో అన్నది రాజకీయ విశ్లేకుల మాట. ఏది ఏమైనా ఈ గందరగోళ పరిస్థితులకు త్వరలో తెరపడనుంది.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- టిడిపి అభ్యర్థి సురేంద్రబాబు పిలుపు - ప్రజా వేదికపై అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

మాట్లాడుతున్న టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు

అనంతపురం, మార్చి 8 ప్రభాతవార్త బ్యూరో

మహిళలు అనుకుంటే ఏ రంగంలో అయినా రాణించగలరని, వారు ధైర్యంగా అడుగులు ముందుకు వేయాలని కళ్యాణదుర్గం నియోజకవర్గం టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు పిలుపునిచ్చారు. కళ్యాణదుర్గంలోని ప్రజా వేదిక వద్ద అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సురేంద్ర బాబు ప్రత్యేకంగా నియోజకవర్గంలోని మహిళానేతలతో కలసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సురేంద్రబాబు మాట్లాడుతూ.. మహిళలు ఇప్పుడు అన్ని ర ంగాల్లోనూ ముందుకు వెళ్తున్నారని కానీ కొందరు మహిళలు ఇంకా స్టేజ్ ఎక్కి మాట్లాడడానికి కూడా భయపడుతున్నారని, ఈ పరిస్థితుల్లో మార్పు రావాలన్నారు. చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్‌లు వస్తున్న తరుణంలో వారు ఇంకా వెనుకడుగు వేయడం సరైంది కాదన్నారు. నియోజకవర్గంలోని చాలా మంది విద్యార్థులు చదువు మధ్యలోనే ఆపుతూన్నరని ఇలాంటి పరిస్థితి బాధ కలిగించిందని అన్నారు. బాలికల చదువులకు అవసరమైన చర్యలు నియోజకవర్గంలో చేపడుతామని హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి మహిళలకు అధిక ప్రాధాన్యతనిస్తోందని, గ్రామస్థాయిలో ఉన్న మహిళలు కూడా వారి కాళ్ల మీద నిలబడే విధంగా చంద్రబాబు గతంలో పాలన సాగించారని అన్నారు. ఇప్పుడు మినీ మేనిఫెస్టోలో కూడా మహిళల కోసం మంచి పథకాలు తీసుకొచ్చారని వివరించారు. అందుకే మహిళలు మరోసారి తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

02ATP27_02ATP27.qxd 08-03-2024 PM 10:45 Page 1

ఖాదీ "ఆత్మ నిర్భర్ భారత్"కు చిహ్నంగా మారింది

- కెవిఐసి చైర్మన్ మనోజ్‌కుమార్

హిందూపురం టౌన్, మార్చి 8 ప్రభాతవార్త

కార్యక్రమంలో మాట్లాడుతున్న మనోజ్‌కుమార్

కార్యక్రమానికి హాజరైన వారు

ఖాదీ "ఆత్మ నిర్భర్ భారత్"కు చిహ్నంగా మారిందని కెవిఐసి చైర్మన్ మనోజ్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం హిందూపురం పట్టణంలోని ఎంజిఎం హైస్కూల్ మైదానంలో మోడి సర్కార్‌కి గ్రాంట్ పథకం కింద అర్హులైన లబ్దిదారులకు యూనిట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మోడి ప్రభుత్వం ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల సెక్టార్, గ్రామీణ ప్రాంతాల్లో సాంప్రదాయ పరిశ్రమలను కాపాడడం మరియు గిరిజనులు, కొండ ప్రాంతాలు, ముఖ్యంగా ఎస్సి, ఎస్టి, మహిళలతో సహా పేద, చేతివృత్తుల వారి జీవనోపాధిని మెరుగుపర్చడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఖాళీ కళాకారుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం దృఢమైన అంకితభావంతో "వికసిత్ భారత్ అభియాన్"తో జత చేయడం ద్వారా మెరుగైన జీవనోపాధి మరియు ఉపాధితో ఈ కళాకారులను గుర్తించడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల కమీషన్ (కెవిఐసి) ఈ లక్ష్యాలను సాధించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని 2022-23 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్‌లోని ఖాదీ సంస్థలు 47.58 కోట్ల ఉత్పత్తి, 62.28 కోట్ల అమ్మకాలతో 7942 మంది కళాకారులకు ఉపాధి కల్పించడం ద్వారా అభివృద్ధి సాధించడం జరిగిందన్నారు. పిఎంఈజిపి కింద 4015 మంది లబ్దిదారులకు 145.04 కోట్ల మార్జిన్ మనీ పంపిణీ జరిగిందని, తద్వారా ఈ ఆర్థిక సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్‌లో 32,120 మందికి ఉపాధి అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. గ్రామ ఉద్యోగ వికాస్ యోజన కింద తేనెటీగలతో కూడిన 400 తేనెటీగల పెట్టెలు, 200 ఎలక్ట్రిక్ కుండల తయారీ చక్రాలు, 20 పేపర్ ప్లేట్ బౌల్ మేకింగ్ టూల్ కిట్లు, 40 ఎలక్ట్రికల్ టూల్ కిట్లు, 40 ప్లంబర్ కిట్లు, 100 చింతపండు ప్రాసెసింగ్ టూల్ కిట్లు, గ్రామోద్యోగ్ వికాస్ యోజన చేతివృత్తుల వారికి పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలియచేశారు.

బయన్నపల్లి గ్రానైట్ క్వారీలో పేలుడు

- ప్రమాదవశాత్తు మహిళ మృతి

లేపాక్షి, మార్చి 8 ప్రభాతవార్త

మృతి చెందిన కిష్టమ్మ

ప్రమాదం జరిగిన క్వారీ

మండలంలోని బయన్నపల్లి గ్రామ సమీపంలోని ఒక గ్రానైట్ క్వారీలో శుక్రవారం జరిగిన పేలుళ్ల ఘటనలో ప్రమాదవశాత్తు కిష్టమ్మ (58) అనే మహిళ మృతి చెందినట్లు ఎస్ఐ గోపి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. బయన్నపల్లి గ్రామ సమీపంలోని గ్రానైట్ క్వారీలో బండలు తీసేందుకు పేలుళ్లు జరిపేందుకు సామాగ్రిని సిద్ధం చేశారు. ఆ సమయంలో అందరూ దూర ప్రాంతాలకు వెళ్లాలని పేలుళ్లు నిర్వహించే వ్యక్తులు సూచించారు. మామిడిమాకులపల్లి గ్రామానికి చెందిన వంట మనిషి కిష్టమ్మను రేకుల షెడ్డులో వుండాలని సూచించారు. ఆమె రేకుల షెడ్డులో వుండగా పేలుళ్ల దాటికి ఒక రాయి బలంగా వచ్చి కిష్టమ్మకు తగలడంతో తల ఛిత్రమై సంఘటనా స్థలంలోనే ఆమె మృతి చెందింది. విషయం తెలుసుకున్న సిఐ ఈరన్న, ఎస్ఐ గోపి సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

ఘనంగా మహా శివరాత్రి వేడుకలు

- కంబదూరు మల్లేశ్వర అలయానికి పోటెత్తిన భక్తులు

- మహాశివరాత్రి సందర్భంగా శైవ క్షేత్రాల్లో ప్రత్యేక పూజలు

కంబదూరు,మార్చి 8,ప్రభాతవార్త:

ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చిన మల్లేశ్వర స్వామి

మల్లేశ్వర స్వామి దర్శనం కోసం పోటెత్తిన భక్తులు

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కంబదూరు మండల కేంద్రంలోని రాజుల కాలం నాటి నిర్మితమైన పురాతన మల్లేశ్వర స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. భక్తులు శైవ క్షేత్రాల్లో శివనామస్మరణం చేస్తూ స్వామి వారిని దర్శించుకున్నారు. శివరాత్రిని పురస్కరించుకోని శుక్రవారం ఆలయ అర్చకులు మల్లేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేక పూలు నిర్వహించారు. మండల వ్యాప్తంగా అన్ని శివాలయాల్లో శివ పంచాక్షరి మంత్రం మారుమోగుతుంది. కమల మల్లేశ్వర స్వామి ఆలయానికి తెల్లవారుజాము నుంచే భక్తులు అధిక సంఖ్యలో బారులు తీరుతూ స్వామి వారిని దర్శించుకోని మొక్కులు చెల్లించుకున్నారు. ఆంధ్ర,కర్ణాటక,తెలంగాణా ఇతర ప్రాంతాల నుండి ఆలయాన్ని దర్శించిన భక్తులు శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా జాగరణచేస్తూ మల్లేశ్వరస్వామి వారి ధర్శనంకోసం ఎగబడ్డారు. శివరాత్రి పండుగ రోజున మల్లేశ్వర స్వామి అలయంలో పూజలు చేస్తే కోరికలు నేరవేరుతాయని భక్తుల నమ్మకం. దర్శనం కోసం వచ్చిన భక్తులకు అలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. ప్రధానంగా భక్తుల కోసం అన్నదాన కార్యక్రమం ఏర్పాఉ చేసినట్లు అలయ ఈఓ నరసింహమూర్తి, అలయ కమిటీ సభ్యులు మీడియాకు వెల్లడించారు. మహాశివరాత్రి ఉత్సవాల్లో ఎలింటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు తగు చర్చలు తీసుకున్నారు. శనివారం గంగ పూజ అనంతరం శివరాత్రి ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

పక్కీరప్ప పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పిస్తున్న అమిలినేని

బ్రహ్మసముద్రం మార్చి 08 ప్రభాతవార్త,

పక్కీరప్ప పార్థివదేహానికి పూలమాలవేస్తున్న దృశ్యం

మండలంలోని వేపులపర్తి గ్రామంలో మాజి టీడీపి సర్పంచ్ పక్కీరప్ప అనారోగ్యంలో మృతి చెందిన విషయం తెలుసుకొన్న కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ ఎంయల్ఎ అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు పక్కీరప్ప పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు తెదేపా నాయకులకు పార్టీ ఎల్లవేళలా అండగావుంటుందని పక్కీరప్ప కుటుంభంకు తెదేపా తరుపున వారికి ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా నాభాధ్యతగా చూసుకొంటానని అన్నారు. అనంతరం మెట్టమెదటిసారి కళ్యాణదుర్గం ఎంయల్ఎ అభ్యర్తిగా ప్రకటించిన మొదటిసారి బ్రహ్మసముద్రంకు విచ్చేసిన అమిలినేని సురేంద్రబాబుకు మద్దతుగా ఎలాంటి గ్రూపులు లేకుండా మనమందరం కలిసికట్టుగా కళ్యాణదుర్గంలో తెదేపాను 50 వేల మెజారిటీతో కలిసికట్టుగా గెలిపించుకొంటామని అమిలినేనికి బరోసాఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజి మండల కన్వినర్‌లు, నాయకులు, సర్పంచ్‌లు, ఎంపిటీసీలు. కన్నేపల్లి రాజశేఖర్‌రెడ్డి, రాయల మంజునాథ, విరుపాక్షీరెడ్డి, వెంకటేశులు, సుబాన్, తిమ్మప్పచౌదరి, దండు సత్యనారాయణ, లింగన్న, తిప్పేస్వామి, రామ్మోహన్‌చౌదరి తదితరుల పాల్గొన్నారు

పిల్లలపల్లి సచివాలయంను ప్రారంభించిన ఎంపి తలారి రంగయ్య

బ్రహ్మసముద్రం మార్చి 08 ప్రభాతవార్త,

సచివాలయంను ప్రారంభిస్తున్న ఎంపి తలారి రంగయ్య

మండలంలో ఎంపి కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య సుడిగాలి పర్యటన చేశారు. మండలంలోని ముప్పలకుంట గ్రామంలో కమ్యూనిటి భవనం నిర్మాణంకోసం ఎంపి నిధులు8లక్షలు మజూరు చేసిన పనులకు భూమి పూజ చేసిన అనంతరం పిల్లలపల్లి గ్రామంలో నూతనంగా సచివాలయంను ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి నిర్మించిన నూతన సచివాలయంను సర్పంచ్ తలారి గోవిందప్పతో కలిసి ఎంపి తలారి రంగయ్య రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. అనంతరం మండలంలోని పడమటి కోడిపల్లి మంఛాయితీలో నూతనంగా నిర్మించిన ఆర్‌బీకే, వెల్‌నెస్ సెంటర్‌లను సర్పంచ్ మమత, జడ్‌పిటీసి ప్రభావతితో కలిసి రిబ్బన్ కట్‌చేసి నూతన భవనాలను ప్రారంభించారు వైసీపి ప్రభుత్వం ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువకావాలన్న ఉద్దేశంతో చేపట్టిన సచివాలయ వ్యవస్తను అధికారులు ప్రజలకు అందించడంలో అలసత్వం వహించకుండా ప్రజలకు సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కన్వినర్ బసవరాజు, జిల్లా ఏడిసీసి బ్యాంక్ డైరెక్టర్ రామాంజినేయులు, రైతుసంఘం అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, పాలబండ్ల చంద్రశేఖర్, దేవిపుత్రా, తదితరులు పాల్గొన్నారు

ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు

-భక్తుల సందోహం నడుమ స్వామివారి కళ్యాణోత్సవం

లేపాక్షి, మార్చి 8 ప్రభాతవార్త

శివపార్వతుల కళ్యాణోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

హాజరైన భక్తులు

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని లేపాక్షి దుర్గా, పాపనాశేశ్వర, వీరభద్రస్వామి దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు. ఉదయం దుర్గ, వీరభద్ర స్వామి, పాపనాశేశ్వర స్వాములకు అర్చకులు లక్ష్మీనరసింహాశర్మ, శ్రీనివాస్ కుమార్‌లు అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ నరసింహమూర్తి, ఆలయ కమిటీ చైర్మన్ రామానందన్ పాల్గొన్నారు. అనంతరం దీపోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ రామానందన్ ఆధ్వర్యంలో రుద్రహోమం ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం శివపార్వతుల కళ్యాణోత్సవాన్ని ఆగమికులు సునీల్‌శర్మ ఆధ్వర్యంలో వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం వృషభ వాహనోత్సవం నిర్వహించారు. అదేవిధంగా నాలుగు యమా పూజలు భక్తుల సందోహం నడుమ పాపనాశేశ్వరస్వామి ఆలయంలో ప్రారంభమయ్యాయి. అదేవిధంగా శనివారం ఉదయం వీరభద్రస్వామి, దుర్గాదేవిలకు అభిషేకాలు, అర్చనలు నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటలకు రథ సంప్రోక్షణ కార్యక్రమాన్ని సునీల్‌శర్మ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. మధ్యాహ్నం బ్రహ్మ రథోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆలయ ఇఒ, చైర్మన్ తెలిపారు.

ఘనంగా శివ పార్వతుల కళ్యాణం

బెలుగుప్ప, మార్చి 8 ప్రభాతవార్త

శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో శివపార్వతుల కళ్యాణ దృశ్యం

మండల కేంద్రంలో శ్రీ రామేశ్వరస్వామి దేవాలయంలో ఘనంగా శివపార్వతి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ శివపార్వతులు కళ్యాణానికి 5:30 గంటలకు పుణ్యవహచణం, పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం, బిల్వ అర్చన, నైవేద్యం, మహా మంగళహారతి, అధిక సంఖ్యలో భక్తులు వచ్చి తమ ఇష్టదైవమైన శివపార్వతులకు కళ్యాణం నిర్వహించి వచ్చిన భక్తాదులకు తీర్థప్రసాదాలు అందుకున్నారు. రాత్రి 10 గంటలకు రుద్రాభిషేకం, అనంతరం శివపార్వతులను పుర వీధుల కుండా ఊరేగింపు కార్యక్రమం ఆలయ భక్తులు భజనలతో మేళ తాళాలతో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భక్తులంతా కలిసి భజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వంశపారపర్యంగా పూజారులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

హరహర....పరమేశ్వర.. జగదీశ్వర....

మారుమోగిన శివనామ స్మరణ...

-భక్తుల రద్దీతో శివాలయాలు కిటకిట - శివుడికి భక్తుల ప్రత్యేకపూజలు - భక్తులకు చలవు పందెళ్లు ఏర్పాటు

పూజలు అందుకుంటున్న గవిసిద్దేశ్వరుడు..

నూట ఎనిమిది లింగాలను దర్శించెకుంటున్న భక్తులు...

డి.హీరేహాళ్, మార్చి 08 ప్రభాతవార్త: డి.హీరేహాళ్ మండలంలోని ఎలు శివాలయాల్లో శివనామస్మరణ మారుమోగింది. శుక్రవారం ఉదయం నుండే భక్తులు శివాలయాలకు చేరుకుని ఈశ్వరుడికి, శివపార్వతులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. డి.హీరేహాళ్ మండలంకు తొమ్మిది కిలోమీటర్ల దూరంలో ఆటవి ప్రాంతంలో గవిలో ఉద్భవించిన గవిసిద్దేశ్వరుడి ఆలయంలో భక్తుల సందడితో ఆలయంలో శివనామస్మరణం మారుమోగింది. యునుప కొండల మధ్య వెలసిన గవిసిద్దేశ్వరుడికి ఆంధ్ర ప్రాంతంలోని పలు ప్రాంతాలతో పాటు కర్ణాటక ప్రాంతంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పోటెత్తారు. అరహర మహాదేవ అంటూ భక్తులు దారి పొడువునా శివనామస్మరణం స్మరిస్తూ స్వామివారి సన్నిధిని చేరుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ప్రతిష్టించిన 108లింగాలను భక్తులు దర్శించుకుని పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకుని మా కోర్కెలు నెరవేర్చు పరమేశ్వరా అంటు వేడుకున్నారు. అర్చకులు వేకువజామునే స్వామివారి శివలింగంను శుభ్రపరిచి ప్రత్యేకంగా అలంకరించి గంగాభిషేకం, పుష్పాభిషేకం, పాలాబిషేకం, కుంకుమార్చన, మహామంగళహారతి లాంటి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ, ప్రసాదాలు పంచిపెట్టారు. భక్తులు స్వామివారి సన్నిధికి చేరుకునే ఆటవి ప్రాంతంలో వేసవి తాపంకు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా కర్ణాటక బళ్లారి, మండల పరిధిలోని హెచ్.సిద్దాపురం, హెచ్ఎస్ తాండ గ్రామలకు చెందిన పలువురు స్వామివారి భక్తులు పలు ప్రాంతాల్లో చలవు పందిళ్లు ఏర్పాటు చేసి స్వామివారి భక్తులకు తాగునీరు, మజ్జిగ లాంటి పానీయాలు ఏర్పాటు చేశారు. మండలంలోని హెచ్ఎస్ తాండ, హెచ్‌సిద్దాపురం, ఓబుళాపురం, డి.హీరేహాళ్, జాజరకల్లు, పులకుర్తి, మల్లికేతి, హీరేహాళ్, హిసగుడ్డం, సోమలాపురం గ్రామాలతో పాటు కర్ణాటక బళ్లారి, గంగావతి, హోసపేట, కుడితిని, గంగలాపురం, విఠలాపురం, బసాపుర, బాంద్రే, హిన్నళ్ళ, బెళగల్లు తదిత గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి గవిసిద్దేశ్వరస్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. స్వామివారి ఆలయంలో భక్తులు భజనలు, కీర్తనలు లాంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని కాదలూరు, కాశీవిశ్వేరస్వామి, కుడ్లూరు శ్రీనీలకంఠేశ్వరస్వామి, సోమలాపురం ఈశ్వరస్వామి, పాతహడగలి ఈశ్వరస్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. రాయదుర్గం మండల పరిధిలోని చదం గ్రామ సమీపంలో లింగాలబండ పై వెలసిన ప్రసిద్దచెందిన పశుపథనాథేశ్వరుడిని భక్తులు దర్శించుకుని మొక్కులు తీర్చుకొని పునీతులయ్యారు.

శివరాత్రి సందర్భంగా శ్రీ చిక్కణేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు...

కణేకల్లు, మార్చి 08 ప్రభాతవార్త:

ప్రత్యేక అలంకరణలో ఉన్న చిక్కణేశ్వరుడు..

మండల కేంద్రంలో వెలసిన శ్రీ చిక్కనేశ్వర స్వామి దేవాలయం నందు శివరాత్రి అమావాస్య సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు వీరస్వామి తెలిపారు. శివరాత్రి సందర్భంగా ఆలయ గోపురాన్ని దేవాలయం అంత విద్యుత్ దీపాలతో అతి సుందరంగా ముస్తాలు చేశారు. స్వామివారికి ఉదయాన్నే గంగపూజ, భస్మాభిషేకం, పంచామృతాభిషేకం, ఆకుపూజ, నిర్వహించి మహా మంగళహారతి తీర్థ ప్రసాదం వినియోగించారు. ఈ సందర్భంగా ఆలయ మంతా శివనామస్మరణతో మారుమోగింది. ఏనోట విన్న ఓంనమశివాయ అంటూ నామాన్ని ఉచ్చరించుకుంటూ పూజ నిర్వహించారు. రాత్రంతా జాగారణ చేస్తూ భజన కార్యక్రమం, చెక్కభజన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.

త్రాగునీటి సమస్యను పరిష్కరించిన వైయస్ఆర్‌సీపీ నాయకులు..

కణేకల్లు, మార్చి 08 ప్రభాతవార్త:

బోరు వేయిస్తున్న వైకాపా నాయకులు

మండల పరిధిలోని మేజర్ గ్రామ పంచాయితీ యర్రగుంట గ్రామం నందు హాస్పెటల్ ఏరియా ప్రజలందరూ కలిసి వైయస్ఆర్‌సీపీ నాయకులు వైస్ ఎంపిపి రాధా కేశవరెడ్డి దృష్టికి త్రాగునీటి సమస్యను హాస్పెటల్ ఏరియా వాళ్లందరూ తాగునీటి సరిగా దొరకడం లేదని ఇబ్బందిగా ఉందని అడుగగా కేశవరెడ్డి మరియు సర్పంచ్ వన్నూరమ్మ వెంటనే స్పందించి సమస్యయకర్త ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డికి యర్రగుంట గ్రామం నందు ఉన్నటువంటి తాగునీటి పై ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను వివరించగా అందుకు రాయదుర్గం వైస్ఆర్‌సిపి పార్టీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి వెంటనే స్పందించారు. మెట్టు గోవిందరెడ్డి ఆదేశాల మేరకు హాస్పెటల్ ఏరియాలో బోర్‌వేయించగా పుష్కలంగా తాగునీరు రావడంతో అక్కడి ప్రజలు సంతోషిస్తూ హర్షం వ్యక్తం చేశారు. అందుకు యర్రగుంట గ్రామ ప్రజలు మెట్టు గోవిందరెడ్డికి, కేశవరెడ్డికి, సర్పంచ్ వన్నూరమ్మకు, భీమిరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు వార్డు మెంబర్ తిప్పేస్వామి, అగులూరప్ప, వార్డు మెంబర్ తిమ్మన్న, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

శైవ క్షేత్రాల్లో మహాశివరాత్రి వేడుకలు...

శివాలయాలకు పోటెత్తిన భక్తులు...

శివనామ స్మరణతో మారుమోగిన దుర్గం....

రాయదుర్గం, మార్చి 08 ప్రభాతవార్త:

ప్రత్యేక అలంకరణలో ఉన్న జంబుకేశ్వరుడు, పూజలు అందుకుంటున్న నీలకంటేశ్వరుడు

పట్టణంలోని శైవక్షేత్రాలు శుక్రవారం మహాశివరాత్రిని పురస్కరించుకొని శివనామస్మరణతో మారుమోగాయి. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రసద్ధి పుణ్యక్షేత్రాలైన జంబుకేశ్వరాలయం, నీలకంటేశ్వరాయం, నాగలింగేశ్వరాలయం, మల్లప్ప దేవాలయం తదితర దేవాలయాల్లో ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయా దేవాలయాల్లో ఉదయాన్నే గంగాబిషేకం, పంచామృతాబిషేకం, జలాబిషేకం, రుద్రాబిషేకం, భస్మాభిషేకం, బిల్వార్చన, కుంకుమార్చిన, మహామంగళహారతి, దూప, దీప నైవేద్యాలు తదితర పూజలు నిర్వహించారు. అయా ఆలయాల్లో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులు తీర్చుకున్నారు. అలాగే బిటిపి రోడ్డులో ఉన్న నాగలింగేశ్వర ఆలయంలో స్వామివారి ధ్వజస్థం ఏర్పాటు చేసి అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వందలాది మంది భక్తులు ఆయా లయాల్లో స్వామి దర్శనం కోసం క్యూలో నిలబడి స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులు ఆలయాల్లో రాత్రి అంతా జాగారణ కార్యక్రమాన్ని చేపట్టి పలు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు.

దేశంలోనే అపురూపం పశుపతినాథుడి ఆలయం...

రాయదురం రూరల్, మార్చి 08 ప్రభాతవార్త:

ప్రత్యేక అలంకరణలో ఉన్న పశుపతినాథుడు

స్వామివారిని దర్శించుకునేందుకు వెళుతున్న మాజీ మంత్రి కాలవ కుటుంబ సభ్యులు..

దేశంలోనే ఎక్కడాలేని విధంగా అపురూపంగా మండల పరిధిలోని చదం గ్రామ కొండల్లో ఉన్న పశుపతినాథుడి ఆలయం విరాజల్లుతోంది. ఈ ఆలయం నేపాల్ రాష్ట్రంలో ఇదేవిదంగా ఉండగా మరెక్కలేని విధంగా ఈ ఆలయంలో నాలుగు దిక్కుల బసవన్నల మధ్యలో లింగాకారంలో ఉన్న పశుపతినాథుడు మరెక్కడా లేని విధంగా ప్రజలకు దర్శనం ఇస్తాడు. ఈ మేరకు శుక్రవారం మహాశివరాత్రి సందర్భంగా ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఉదయాన్నే అర్చకులు గంగాబిషేకం, భస్మాబిషేకం, రుద్రాబిషేకం, పంచామృతాబిషేకం, తీర్థాబిషేకం, బిల్వార్చన, పుష్పఅలంకరణ, తీర్థ ప్రసాద వినియోగం, మహామంగళహారతి, నైవేద్యం తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పశుపతి నాథుని ఆలయానికి మాజీ మంత్రి, తెదేపా అభ్యర్థి కాలవ శ్రీనివాసులు మరియు కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాశివరాత్రిని పురష్కరించుకొని భక్తులు శివాలయాలకు పోటెత్తారు. స్వామివార్లను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

20కుటుంబాలు టిడిపిలో చేరిక....

రాయదుర్గం, మార్చి 08 ప్రభాతవార్త:

పార్టీలో చేరుతున్న వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం పుర పాలక సంఘంలోని 21,22వార్డులకు చెందిన దాదాపు 20 వైసీపీ కుటుంబాలు శుక్రవారం జిల్లా టిడిపి అధ్యక్షుడు, స్థానిక తెదేపా అభ్యర్థి కాలవ శ్రీని వాసులు ఆధ్వర్యం లో తెలుగుదేశం పార్టీలో చేరారు. పట్టణంలోని టిడిపి కార్యాలయంలో వారు కాలవ సమక్షంలో టిడిపి కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి కాలవ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ అరాచకపాలనకు చివరి రోజులు ఈ ఎన్నికలని మరో రెండు నెలల్లో మన తెలుగుదేశం ప్రభుత్వం అధికారం చేపట్టడం ఖాయమని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎక్కడచూసినా టిడిపి గాలి విస్తోందని, రాయదుర్గంలో దాదాపు 50వేల మెజార్టీతో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించబోతోందని జోష్యం చెప్పారు. నెల రోజులుగా తెలుగుదేశం పార్టీలోకి ప్రతిరోజు వలసలు కొనసాగుతున్నాయని, జగన్ పాలనపై విసుగు చెందారనే దానికి ఇదే కారణమనని పేర్కొన్నారు. టిడిపి పార్టీలో బడుగు, బలహీన వర్గాలకు, నిరుపేదలకు సముచిత స్థానం ఉంటుందని ఎలాంటి ఆందోళనలు లేకుండా టిడిపికి మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలంతా ఎన్నికల్లో సైనికుల్లా పనిచేసి టిడిపి విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ని ప్రభుత్వాలు మారినా మహిళలకు రక్షణ కరువైంది...

మహిళా సంఘం కార్యదర్శి అబిదాబి....

కణేకల్లు, మార్చి 08 ప్రభాతవార్త:

మహిళా దినోత్సవం జరుపుకుంటున్న దృశ్యం..

మండల కేంద్రం ఇందిరమ్మ కాలనీలో ఎన్ఎఫ్ ఐడబ్ల్యు ఆధ్వర్యంలో శుక్రవారం జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహిళా సంఘం మండల కార్యదర్శి అబిదాబి మహిళా సంఘం అధ్యక్షురాలు పి.హసీనా, ఉపాధ్యక్షురాలు లలితలు మాట్లాడుతూ మహిళలకు మన దేశంలో ఎన్నో ప్రభుత్వాలు మారినా, ఎన్నో చట్టాలు మారినా, ఎన్నో చట్టాలు తెచ్చారు కానీ మహిళలపై అత్యాచారాలు సంఘటనలు అరికట్టలేకపోయారన్నారు. చట్టాల వైపు చూడకుండా మనకి మనమే ప్రాణాలు కాపాడుకుందాం, మనకు అండగా మహిళా సంఘం ఎన్ఎఫ్ఐడబ్ల్యు మనకు అండదండగా ఉంటుందన్నారు. అత్యాచారాలు అరికట్టాలంటే మహిళలు ఆత్మవిశ్వాసంతో ఉండాలని చట్టాలపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అబిదాబి, అధ్యక్షురాలు పి.హసీనా, మండల ఉపాధ్యక్షురాలు లలితమ్మ, సహకారదర్శి శర్మాస్‌బి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

కార్యక్రమంలో మాట్లాడుతున్న మహిళమణులు

కార్యక్రమానికి హాజరైన మహిళలు

మహిళలను సత్కరిస్తున్న దృశ్యం

అనంతపురం, మార్చి 8 ప్రభాతవార్త బ్యూరో

యత్ర నార్యంతు పూజ్యంతే రమంతే తత్ర దేవత: స్త్రీ ఎక్కడ గౌరవించబ డుతుందో.. అక్కడ దేవతలుంటారని ఆర్యోక్తి. అమ్మ ను పూజించు, భార్యను ప్రేమి ంచు, సోదరిని దీవించు, ము ఖ్యంగా స్త్రీని గౌరవించు.. అంటూ ప్రతి ఏటా ప్రపంచమ ంతా జరుపుకుంటున్న అంతర్జ ాతీయ మహి లా దినోత్సవం శుక్రవారం పెన్నార్ భవన్‌లో జిల్లా అధ్యక్షులు బి.పెద్దన్నగౌడ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా డాక్టర్ ప్రసూన, ప్రముఖ గైనకాల జిస్ట్, ప్రజావైద్యశాల, అనంతపురం, డి.గోవింద రాజులు, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ పాల్గొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రాము ఖ్యత, ఆవశ్యకత గురించి డాక్టర్ ప్రసూన సవివరంగా తెలియజేస్తూ.. ప్రస్తుత సమాజంలో స్త్రీకిస్తున్నటువంటి గౌరవ మర్యాదలు, మహిళలు ఇం ట్లో, బయట ప్రపంచంలో ఎదుర్కొం టున్న ఎన్నో సమస్యలు, ఇబ్బందులు గురించి ఆవేదనతో చెప్పారు. ఈ నేప థ్యంలో.. వీట న్నింటికి పరిష్కారం విద్య, పురుషులతో సమానంగా విద్యనభ్యశించి ఉన్నత స్థానాల్లో ఉంటూ సమాజంలో ఒక శక్తివంతంగా ఎదగాలని సూచించారు. ప్రత్యేకించి. కమ వ్యక్తిగత ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వయసు మల్లిన పిదప వచ్చే ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే శారీరక, మానసిక శక్తులను కూడగట్టు కోవాలని పేర్కొన్నారు. అలాగే డి.గోవిందరాజులు మహిళా మణులకు శుభా కాంక్షలు తెలుపుతూ.. ఈ కార్యక్రమంలో ఉత్సవంలా కాకుండా మహిళల పోరాట దీక్షగా జరుపు కోవాలని సూచించారు. ఎందుకంటే ఎన్నో ఏళ్లుగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మహిళలు తమకు సమాజంలో పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో స్థానం, గుర్తింపు, గౌరవం కావాలని చేసిన పోరాటం వల్లనే ఈ నాడు ఈ కార్యక్రమం నిర్వహించుకుంటున్నామన్నారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు పెద్దనగౌడ్, శీలా జయరామప్ప ముఖ్య అతిథుల సూచనల మేరకు మున్ముందు ఈ అంతర్జాతీయ మహిళా దినోత్స వంను.. జిల్లా పెన్షనర్స్ అసోషియేషన్ నేతృ త్వంలో ప్రత్యేకంగా మహిళా మణుల ఆధ్వ ర్యం లోనే వినూత్న పద్ధతిలో పెద్దఎత్తు నిర్వహిం చడం జరుగుతుం దని, వారికి అన్ని విధాలా సహాయ సహ కారాలందిస్తామన్నారు. తదుపరి ముఖ్య అతిథి డాక్టర్ ప్రసూనని ఉచిత రీతిన సత్కరించారు. అలాగే హాజరైన మహిళలందరిని డాక్టర్‌ప్రసూన చేతుల మీదుగా దుశ్శాలువ, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఆర్గనై జింగ్ కార్యదర్శి ప్రభాకర్ వందన సమర్పణతో కార్యక్రమం ముగించారు. ఇందులో సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు వెంకటరమణ, జిల్లా ఈసీ మెంబర్స్ నాగేశ్వ రి, సావిత్రిదేవి, ఆదిలక్ష్మి, కోశాధికారి రామకృష్ణ, ఉపాధ్యక్షులు తి ప్పన్న, రమేష్, డేనియల్ ప్రభాకర్, సంయుక్త కార్యదర్శిలు కిష్టప్ప, చంద్రశేఖర్‌రెడ్డి, జయరామ్, ఈసీ మెంబర్స్ సత్యనారాయణ, మధు, అనం తయ్య, మస్తా న్, ఇ.నారాయ ణస్వామి, కె.నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

రెడ్ల సంక్షేమానికి పెద్దపీట వేయండి

- రాజకీయ పార్టీలకు లేఖ వ్రాసిన ఏపి రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు

కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

అనంతపురం ఓల్డ్‌టౌన్, మార్చి 8 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా వున్న 70 లక్షల రెడ్డి కులస్తుల సంక్షేమం హక్కుల గురించి ఏపి రెడ్డి సంఘం 6 డిమాండ్లు తయారు చేసింది. స్థానిక కార్యాలయంలో శుక్రవారం డిమాండ్ల లేఖను రాష్ట్ర అధ్యక్షులు గుంగులకుంట నరేష్‌కుమార్‌రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్లల్లో చాలా మంది నిరుపేదలు వున్నారని నిరుద్యోగ రెడ్డి యువతకు రెడ్డి కార్పోరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు ఇవ్వాలని, పేద రెడ్డి ఆడబిడ్డలకు వివాహాలకు ఆర్థిక సాయం అందించాలని, రైతులకు ఎరువులు, మందులు, విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు ఉచితంగా అందచేయాలన్నారు. రెడ్డి భవనాలు నిర్మించుకునేందుకు భూములు, నిధులు కార్పోరేషన్ ద్వారా కేటాయించాలన్నారు. జనవరి 19ని ప్రజాకవి యోగివేమన జయంతిని రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలన్నారు. భారత రాష్ట్రపతిగా, ఆంధ్రప్ర దేశ్ మొదటి ముఖ్యమంత్రిగా సేవలదించిన నీలం సంజీవరెడ్డి. ఆరోగ్య శ్రీ, 108, ఫీజు రీయింబ ర్స్‌మెంట్ వంటి సంక్షేమ పథకాలు అందచేసిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి భారతరత్న ఇచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వం సిఫారస్ చేయాలన్నారు. ఈ డిమాండ్ల సాధనకు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పార్టీల రామకృష్ణారెడ్డి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఆత్మకూరు రామకృష్ణారెడ్డి, నాయకులు గతిరెడ్డి భయపరెడ్డి, ఫైర్ కృష్ణారెడ్డి, సోమిరెడ్డి, హనుమంత్‌రెడ్డి, మధుసూ దన్‌రెడ్డి, అరవిందరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల పార్టీ తెలుగుదేశం పార్టీ

- టిడిపి నియోజకవర్గ అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ

టిడిపి నియోజకవర్గ అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ

శింగనమల, మార్చి 8 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ అని బిసి, ఎస్సీ, ఎస్టీలు అని బేదం లేకుండా అందరికీ అండగా ఉండటమే మన పార్టీ ధ్యేయమని టిడిపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. శనివారం ఆమె పత్రికా ప్రటకన విడుదల చేస్తూ ఇటీవల టిడిపి నాయకులు ముంటిమడుగు కేశవరెడ్డి నివాసంలో జరిగిన విషయం గురించి దళిత నాయకులు ఆరోపణలు చేయకుండా సహకరించాలని తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు తాను పని చేస్తున్నట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఒక కుటుంబం లాంటిదని అలాంటప్పుడు కొన్ని అంతర్గత విబేదాలు ఉంటాయని, ఇటువంటి సమ యంలో టిడిపి నాయకులు ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, రాష్ట్ర నాయకులు నరసనాయుడులపై ఆరోపణలు చేయడం పద్ధతి కాదని ఈ సారి జరిగే ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన పార్టీలు అధికారంలోకి రావడం కాయమని, నియోజకవర్గంలోని బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ప్రజలందరూ కలిసి సమిష్టిగా పని చేసి నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగురవేద్దామని రాష్ట్రంలో టిడిపిని అధికారంలోకి తసీఉ కురావడానికి ప్రతి ఒక్కరూ సైనికుళ్లా పని చేయాలన్నారు. ప్రతి రాజకీయ పార్టీలో గొడవలు ఉంటాయని, అవన్నీ సరిదిద్దు కుంటామన్నారు. దళిత సం ఘాల నాయకులు సో షియల్ మీడియా ద్వారా టిడిపి నాయ కులపై విమర్శించడం మానుకో వాలని దళిత నాయకులకు న్యా యం చేసిన పార్టీ అన్నారు. దళి తులను ఎమ్మెల్యేలను, స్పీకర్ల ను, మంత్రులను తయారు చేసిన పార్టీ అన్నారు. ప్రతి ఒక్కరూ సమ్మమనం పాటించా లన్నారు. వైసీపీ హయాంలో శింగనమలలో దళితులకు ఎటువంటి న్యాయం జరగలేదని ఆమె విమర్శించారు. రానున్న ఎన్నికల్లో టిడిపి నాయకులు, కార్యకర్తలకు ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

వంద పడ'కల'..! నెరవేరింది ఇలా..!

మొదటిపేజి తరువాయి... ప్రజల మీదపడి గ్రామాలలో కక్షలు రేపిన జేసీ ప్రభాకర్‌రెడ్డి, ప్రస్తుతం ప్రజల్లో మేము తెచ్చిన చైతన్యానికి వాటిని వదిలేసి ఇప్పుడు అభివృద్ధిని అడ్డుకోవడానికి అధికారులను కోర్టు కేసుల పేరుతో వేదిస్తున్నాడని ఎమ్మెల్యే విమర్శించారు. మండల స్థాయి అధికారుల నుంచి జిల్లా స్థాయి అధికారుల వరకు జేసీ ప్రభాకర్‌రెడ్డి బాధితులే అని ఆయన ఎద్దేవా చేశారు. తాడిపత్రి పట్టణంలో ఇంటింటికి తాగునీరు అందించాలనే సత్సంకల్పంతో రూ. 53 కోట్లు అమృత్ పథకం నిధులు, 15వ ఆర్థికసంఘం నిధులు రూ. 10 కోట్లు తీసుకొస్తే దానికి కౌన్సిల్ సమావేశంలో ఆమోదం తెలపకుండా జేసీ ప్రభాకర్‌రెడ్డి అడ్డంకులు సృష్టించడం ప్రజలు గమనించాలని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ప్రభుత్వం చేపడుతున్న పనులను చూసి అతను అడ్డంకులు సృష్టించడం పరిపాటిగా మారిందని ఆరోపించారు. జేసీ చేపట్టిన బస్సుయాత్రకు ఎలాంటి అర్థం పరమార్థం లేదని, ఒక ఊరి ప్రారంభంలో దిగడం, చివరి వరకు నడుచుకుంటూ వెళ్లడం మినహా ఎలాంటి ప్రత్యేకత లేదని ఎమ్మెల్యే విమర్శించారు. ఒకప్పుడు జేసీ ప్రభాకర్‌రెడ్డి తాడిపత్రిలో తానొక్కడినే రౌడీనని జబ్బలు చరుచుకునేవాడని, వైసీపీ ప్రభుత్వం వచ్చాక ప్రతి ఇంటిలో ప్రతి ఒక్కరూ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలతో జీవిస్తున్నారని ఆయన చెప్పారు. ఎవరైనా నాయకుడు కావాలంటే దౌర్జన్యాలు, దోపిడీలతో కాలేరని, ప్రజలు ఆశీర్వదిస్తేనే నాయకులవుతారని ఆయన పేర్కొన్నారు. ఏది చెప్పినా నమ్ముతారనే భ్రమలో యూట్యూబ్ ఛానల్స్‌లో ఏది పడితే అది మాట్లాడితే నమ్మే ప్రజలు ఎవరూ లేరనే విషయాన్ని జేసీ ప్రభాకర్‌రెడ్డి గ్రహించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మొదట స్థానిక వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులు అర్పించి అక్కడి నుంచి కార్యకర్తలు, వైసీపీ అభిమానులతో ర్యాలీగా ప్రాంతీయ వైద్యశాల వరకు తరలివచ్చారు. ప్రారంభోత్సవ శిశాఫలక ఆవిష్కరణలో అధికారులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సుధాకర్ గెలుపే లక్ష్యం

మొదటిపేజి తరువాయి... గెలుపే లక్ష్యంగా గోవిందపురం పంచాయితీలో ప్రచారం ప్రారంభించారు. సిడబ్ల్యూసి మెంబర్ రఘువీరారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సుధాకర్ నియోజకవర్గంలో పంచాయితీలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి ఒక్క కుటుంబం నుంచి తమ విలువైన ఓటు హక్కును కాంగ్రెస్ పరాక్షు చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తూ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంజునాథ్, బిఎన్ నరసింహమూర్తి, ప్రభాకర్‌రెడ్డి, విశ్వనాథ్ తదితరులు కలిసి ప్రచారంలో ముందుకెళ్తున్నామన్నారు.

డ్రైవింగ్ రాని జగన్‌కు స్టీరింగ్ ఇచ్చి రాష్ట్రం అతలాకుతలం

మొదటిపేజి తరువాయి... తెచ్చి స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పించాల్సిన ఆవశ్యకతను నారాలోకేష్ దృష్టికి తీసుకెళ్ళారు. రాబోయే ఎన్నికలలో పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలు ఈ ప్రాంత అభివృద్ధికి దోహదపడే విధంగా నిర్ణయం తీసుకొని అవినీతి అక్రమాలకు సమాధి కట్టాలని పిలుపునిచ్చారు. పార్టీలోని నేతలు, కార్యకర్తలు యుద్ధ సైనికుల్లా పని చేసి పార్టీ విజయానికి దోహదపడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అంబికా లక్ష్మినారాయణ, నియోజకవర్గ మండల కన్వీనర్లు అమడగూరు, ఓడిసి. నల్లమాడ, బుక్కపట్నం, పుట్టపర్తి, కొత్తచెరువు వరుసగా గోపాల్ రెడ్డి, జయచంద్ర, శంకర, మల్‌రెడ్డి, విజయ్, రామకృష్ణ, పుట్టపర్తి పట్టణ కన్వీనర్ బ్రాహ్మణపల్లి రామాంజినేయులు, సామకోటి ఆదినారాయణ, మహ మ్మద్ రఫి, ఎనుములపల్లితిరుపాల్, చిమిరాల సుధాకర్, పాముదుర్తి సంగా సుధాకర్, సాలక్కగారి శ్రీనివాసులు, గూడూరు ఓబులేసు, రిటైర్డ్ టీచర్ నాగేంద్రప్రసాద్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షులు బి.చంద్రశేఖర్, కొత్తచెరువు టౌన్ కన్వీనర్ ఒలిపి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం, హిందూపురం లోక్‌సభ స్థానాలను అడుగుతున్న బిజెపి

మొదటిపేజి తరువాయి... పోటీ చేయాలని ఆలోచిస్తోందని అందులో భాగంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలోని హిందూపురం, అనంతపురం లోక్‌సభ స్థానాలకు కూడా బిజెపి పట్టు పడుతుండడం తెలుగుదేశం ఈ రెండు లోక్ సభల స్థానాలిచ్చేందుకు ససేమిరా అంటున్నట్లు తెలుస్తోంది. ధర్మవరం శాసన సభా స్థానాన్ని బిజెపికిచ్చేందుకు తెలుగుదేశం పార్టీ సానుకూలత వ్యక్తం చేసిందని లోక్ సభ స్థానాల విషయంలోనే స్పష్టత రావడం లేదని తెలుస్తోంది. చివరకు హిందూపురం లోక్‌సభ స్థానాన్ని పొత్తులో భాగంగా బిజెపికి కేటాయించే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. హిందూపురం లోక్ సభ నుంచి బరిలో దిదేందుకు బిజెపి నాయకులు సత్యకుమార్, పరిపూర్ణానందస్వామి, విష్ణువర్ధన్‌రెడ్డి గట్టిగా సన్నాహాలు చేస్తున్నారు. బిజెపి నేత సత్యకుమార్ మాత్రం అనంతపురం, లేదా హిందూపురం లోక్‌సభ స్థానాల నుంచి పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్నారని తెలియవచ్చింది.

శింగనమల విజృంబిస్తున్న డెంగ్యూ

- పారిశుద్ధ్య లోపమే ప్రధాన కారణమా..

- ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వసతులు కరువు

డెంగ్యూతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కుందన్ యశ్వంత్‌కుమార్

శింగనమల, మార్చి 8 ప్రభాతవార్త

మండల కేంద్రంలో గత మూడు నాలుగు నెలల నుంచి డెంగ్యూ విజృంబి స్తోంది. ప్రతి రోజు డెంగ్యూ కేసులు నమోదు అవుతూ పిల్లల తల్లిద ండ్రులు చికిత్స కొరకు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల వెంట పరుగులు పెడుతున్నారు. అయితే గత కొద్ది రోజులుగా గ్రామంలో పారిశుద్ధ్య పనులు నిర్వహజంచకపోవడమే అధికారులు పట్టిపట్టనట్లు చూడటంతో డెం గ్యూ విజృంబిస్తోందని ప్రజలు భావిస్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సైతం జ్వ రంతో వెళ్లిన వారికి డెంగ్యూ ప్లేట్‌లెట్స్ కనుక్కునేందుకు సామాగ్రి, పరికరాలు లేకపోవడంతో వారు అసలు విషయం పక్కదారి పట్టిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా పంచాయితీ అధికారులు గ్రామంలో పారిశుద్ధ్య పను లు చేపట్టాలని, .ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి అని పేరుకే గాని, 10 మంది వైద్యులు ఉండాల్సిన ఆరోగ్య కేంద్రంలో కేవలం ఇద్దరు, ముగ్గురు వస్తూ వైద్యులు సమయపాలన పాటించడం లేదని కచ్చి తంగా దీనిపై ప్రభుత్వ ఉన్నతాధికారులు దృష్టి పెట్టాలని ప్రజలు వేడుకుంటున్నారు.

మహిళా సంక్షేమానికి తోడ్పాటునందిస్తున్న ఘనత సీఎం జగన్‌దే

- వైసీపీ కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

కేక్‌కట్ చేస్తున్న వైసీపీ మహిళా నేతలు

అనంతపురం సిటీ, మార్చి 8 ప్రభాతవార్త

మహిళా సంక్షేమానికి కృషి చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్‌మో హన్‌రెడ్డికి దక్కుతుందని వైసీపీ మహిళా నేతలు కొనియాడారు. మహిళా దినో త్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని జిల్లా వైసీపీ కారా యలయంలో శుక్రవారం కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైసీపీ మహిళా విభా గం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్ర మంలో జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, ఆర్టిసి రీజనల్ చైర్మన్ మాల్య వంతం మం జుళ, ఏడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత, నగరాధ్యక్షురాలు కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా కార్యక్ర మాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా మహిళా అభ్యున్నతికి ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మో హన్‌రెడ్డి కృషి చేస్తున్నాంన్నారు. డిప్యూటీ సీఎం పదవితోపాటు అనేక రాజకీయ పదవులను మహిళలకు అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారన్నారు. నామినేటెడ్ పదవుల్లో సైతం మహిళలకు గుర్తింపును ఇచ్చిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతోంద న్నారు. అంతేకాకుండా మహిళలు ఆర్థిక సాధికారత సాధించేందుకై అనేక సంక్షేమ పథకాలలో మహిళలకే పెద్దపీట వేస్తున్నారన్నారు. మహిళా పక్షపాతి అయిన సీఎం జగన్‌ను మరోమారు గెలిపించుకుందామని వారు ఈ సందర్భంగా పిలు పునిచ్చారు. ఈ సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మహిళా నేతలు శోభరాణి, ఉషా, అనిత, రాధయాదవ్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవం రోజున టిడిపి జనసేన కూటమి మహిళలకు సరికొత్త కానుక

- మాజీ మంత్రి పరిటాల సునీత

మాజీ మంత్రి పరిటాల సునీత

అనంతపురం, మార్చి 8 ప్రభాతవార్త బ్యూరో

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం, జనసేన పార్టీల కూటమి మహిళల కోసం ఒక కొత్తపథకాన్ని విడుదల చేసినట్లు మాజీ మం త్రి పరిటాల సునీత తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా అనంతపురం క్యాంపు కార్యాలయం నుంచి ఆమె మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్స వ శుభాకాంక్షలుతెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ.. అన్ని రంగాల్లో రాణిస్తున్నప్పటికీ నేటికీ వారిపై వివక్ష కొనసాగడం బాధాకరమని అన్నారు. సమాజంలో ఎదురయ్యే ఇబ్బందులను ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. ఒకప్పుడు వంటింటికి పరిమితమైన తన జీవితం భర్తని కోల్పోయి ఇలా రాజకీయ రంగంలోకి రావాల్సి వచ్చిందని గుర్తు చేసుకున్నారు. మహిళా దినోత్సవం రోజున టిడిపి జనసేన కూటమి మహిళలకు సరికొత్త కానుకను ప్రకటించారని, ఇంట ర్మీడియెట్ పూర్తి చేసుకున్న మహిళలు ఈ పథకం కింద దరఖాస్తు చేసుకుంటే బ్యాంక్ లోన్‌కు తెలుగుదేశం-జనసేన ఉమ్మడి ప్రభుత్వం బాధ్యత వహిస్తుందన్నారు. మొత్తం రుణానికి సంబంధించిన వడ్డీని కూడా టిడిపి -జనసేన ఉమ్మడి ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. మరో వైపు గత టిడిపి హయాంలో మహిళా రక్షణకు చం ద్రబాబు కట్టుదిట్టమైన చర్యలు తీసుకు న్నారన్నారు.

శివాలయంలో ప్రత్యేక పూజల్లో పరిటాల సునీత

శివాలయంలో పూజలు నిర్వహిస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత

తిరుమలదేవర ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత

రామగిరి, మార్చి 8 ప్రభాతవార్త

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండల కేంద్రమైన రామగిరిలో గల శివాలయంలో మాజీ మంత్రి పరిటాల సునీత శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమె స్వామివారిని దర్శించుకుని ఆలయంలో అర్చనలు, అభిషేకాలు చేయించి పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం నసనకోట సమీపంలోని తిరుమలదేవర వెంకటేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయించారు. స్వామివారి తీర్థం ప్రసాదాలను స్వీకరించారు.

పరిటాల సునీతకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సవితమ్మ

పరిటాల సునీతకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపు తున్న పెనుకొండ టిడిపి అభ్యర్థి సవితమ్మ

పరిటాల ఘాట్ వద్ద నివాళులు అర్పించినినాదాలు చేస్తున్న సవితమ్మ, నాయకులు

రామగిరి, మార్చి 8 ప్రభాతవార్త

మాజీ మంత్రి పరిటాల సునీతకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పెనుకొండ టిడిపి, జనసేన అభ్యర్థి సవితమ్మపుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మొమెంటోను అందజేశారు. సవితమ్మ వెంకటాపురం వచ్చి మొదట పరిటాల రవీంద్రఘాట్‌కు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పరిటాల సునీతమ్మ ను కలిసి శుభాకాంక్షలు తెలిపి, పార్టీల గురించి చర్చించుకుఉన్నారు. ఆమె వెంట పెనుకొండ టిడిపి నేతలు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం

మాట్లాడుతున్న మహిళలు

అనంతపురం న్యూటౌన్, మార్చి 8 ప్రభాతవార్త

ఎఐపిడబ్ల్యూఎ, ఎఐఎస్ఎ, ఎఐసిఐటియు ఆధ్వర్యంలో నగరంలోని నంద కళాశాలలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనంతపురం నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ వాసంతి సాహి త్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు ప్రభావతి భారతి అధ్యఓతన నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఆకాశంలో సగం, అవకాశాల్లో సగం అంటూ మహిళలు తమ శక్తి సామర్థ్యాలతో అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా దూసుకుపోతూ సంపూర్ణ మహిళ సాధికరత దిశగా అడుగులు వేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సరస్వతి, ఆసియా, జాహ్నవి, వలి, పవన్, షామీర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 10న పుస్తకావిష్కరణ సభ

అనంతపురం, మార్చి 8 ప్రభాతవార్త బ్యూరో

ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం అనంతపురం జిల్లా శృాఖ ఆధ్వర్యంలో ప్రముఖ కథ రచయిత, ఉపాధ్యాయుడు డాక్టర్ ఎం.హరికిషన్ సంపాదకత్వంలో వెలువడిన రాయలసీమ ఉపాధ్యాయ కథలు పుస్తకా విష్కరణ సభ. స్థానిక ఎన్జీవో హోం అనంతపురంలో మార్చి నెల 10వ తేది ఆదివారం ఉదయం 10 గంటలకు ఉంటుందని, ఈ సభ కార్యక్రమంలో ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి, డాక్టర్ శాంతి నారాయణ, బి.ఈశ్వర్‌రెడ్డి, డాక్టర్ కె.నాగేశ్వర ఆచారి తదితరులు హాజరవుతారు. కావున సాహితీ వేత్తలు సాహితీ ప్రేమికులు, వివిధ సాహితీ సంఘాల బాధ్యులు హాజరై సభను విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం అనంతపురం జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి నానీల నాగేంద్ర ఒక ప్రకటన ద్వారా కోరారు.

వైభవంగా ధోనరామేశ్వరస్వామి శివరాత్రి మహోత్సవాలు

ప్రత్యేక అలంకరణలో ధోన రామేశ్వరస్వామి

హాజరైన భక్తాదులకు అన్నప్రసాదాన్ని వితరణ చేస్తున్న దృశ్యం

శింగనమల, మార్చి 8 ప్రభాతవార్త

శింగనమల మండలం చిన్న జలాలపురం గ్రామంలో వెలసిన శ్రీశ్రీ ధోన రామేశ్వరస్వామి శివరాత్రి మహోత్సవాలు శుక్రవారం ఉదయం ఐదు గంటల నుంచి ప్రత్యేక పూజలతో ప్రారంభమైంది. శివరాత్రి సందర్భంగా ఆలయ అర్చకులు సుబ్బరంగాయ్యస్వాములు ఆధ్వర్యంలో జలాభిషేకం ప్రారంభమై రుద్రాభిషేకం వివిధ అలంకరణలతో ధోన రామేశ్వరమని ప్రత్యేక పూజలతో స్వామివారిని అలంకరణ చేయడం జరిగింది. వచ్చిన భక్తులకు చిన్న జలాలపురం గ్రామస్తుడైన వెన్నపూస రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడమైంది. శివరాత్రి సందర్భంగా చిన్నజలాలపురం ధోన రామేశ్వర స్వామి భక్తమండలి ఆధ్వర్యంలో భజన కార్యక్రమం ఏర్పాటు చేయడమైంది. ఈ కార్యక్రమంలో చిన్న జలాలపురం గ్రామస్తులు, భక్తాదులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

సీనియర్ ఏపిల్ టి-20 క్రికెట్‌లో కదిరి,టీసీఏ జట్లు గెలుపొందాయి

- ఏడిసిఏ సెక్రటరి కె.మదు ఆచారి

ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకుంటున్న నిశ్చయ్

అర్జున్ టెండూల్కర్

అనంతపురం క్లాక్‌టవర్,మార్చి 8,ప్రభాతవార్త: అనంతపురం స్పోర్ట్స్ విలేజ్‌లో శుక్రవారం జరిగిన ఏడిసిఏ సీనియర్ ఏపి ఎల్ టి-20 14వ రౌండ్ మ్యాచ్‌లలో ఏడిసిఏ క్యాంప్ కదిరి , టీసీఏ అనంతపురం జట్లు ప్రత్యర్థి జట్లపై విజయం సాధించాయి.బి.గ్రౌండ్‌లో ఏడిసిఏ కదిరి వర్సెస్ క్రిక్ లవర్స్ అనంతపురం జట్ల మధ్య మ్యాచ్ జరిగింది,టాస్ గెలచి కదిరి బ్యాటింగ్ ఎం చుకోంది.20 ఓవర్లలో 5 వికెట్లు

అభివృద్ధి.. సంక్షేమంపై చర్చించడానికి జగన్ సిద్ధమా..

- ఫ్యాన్ మాడి మసైపోతుంది - జగన్‌ను సూటిగా ప్రశ్నిస్తున్నా - బాబాయ్‌ని చంపింది ఎవరు - తల్లి, చెల్లిని మెడబట్టి రోడ్డుపైకి గెంటేసిన జగన్ - సంక్షేమ పథకాల సృష్టికర్త చంద్రబాబు - ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన సైకో జగన్ - రెడ్‌బుక్ చూస్తే.. వైకాపాకు తడిచిపోతుంది - చంద్రబాబును అక్రమంగా జైలులో నిర్బంధించారు - చిల్లర కేసులకు భయపడే ప్రసక్తే లేదు - వైకాపా ప్రభుత్వాన్ని తరిమికొట్టాలి - మన లక్ష్యం ఒక్కటే సైకో పోవాలి సైకిల్ రావాలి - కదిరి ఎన్నికల శంకారావంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

కదిరి, మార్చి 8 ప్రభాతవార్త

సంక్షేమం.. అభివృద్ధి.. కార్యక్రమాలపై చర్చించడానికి జగన్ సిద్ధమా తేది.. సమయం ప్రకటించండి. నేను చర్చించడానికి సిద్ధంగా ఉన్నానని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సవాల్ విసిరారు. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన ఎన్నికల శంకరావంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తప్పుడు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డిని ఈ ఎన్నికల్లో ఓడించడానికి అన్ని వర్గాల ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కార్యకర్తల ఉత్సాహం చూస్తే ఫ్యాన్ మాడి మసైపోతుందని తెలిపారు. ఈ సభా ముఖంగా జగన్‌ను సూటిగా ప్రశ్ని స్తున్నా బాబాయ్‌ని చంపింది ఎవరో తెలపాలని డిమాండ్ చేశారు. తల్లిని, చెల్లిని మెడబడట్టి రోడ్డుపైకి తరిమేసిన ఘనత జగన్‌కే దక్కుతుందని ఆరోపి ంచారు. తల్లి, చెల్లికి న్యాయం చేయలేని వ్యక్తి ప్రజలకు న్యాయం చేస్తారా అని ప్రశ్నించారు. జగన్ మీరు విసిరిన బాణం కాంగ్రెస్‌లోకి వెళజ్లపో యిందని తెలిపారు. పేద ప్రజలను ఆదుకున్నది స్వర్గీయ నందమూరి తారక రామారావు అని ఆయన ఆశయాలను నారా చంద్రబాబునాయుడు ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. సంక్షేమ పథకాల సృష్టికర్త చంద్రబా బునాయుడని, పేదల కోసం ఎన్నో రకాల సంక్షేమ పథకాలను తీసుకొచ్చా రన్నారు. గత సార్వత్రిక ఎన్నికల ముందు మద్యపాన నిషేదం చేస్తానని ప్రగల్భాలు పలికిన జగన్‌మోహన్‌రెడ్డి ఎందుకు ఆ హామీని విస్మరించారో ప్రజలకు తెలపాలని డిమాండ్ చేశ్శారు. 45 సంవత్సరాలకే పెన్షన్, ఇంట్లో ఎంత మంది చదువుకుంటే వారందరికీ అమ్మఒడి ఇస్తానని మాటిచ్చిన జగన్ అధికారం చేపట్టిన తర్వాత మాట తప్పాడని తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. పాదయాత్ర సమయంలో విద్యార్థులు తమ వద్దకు వచ్చి ఉన్నత విద్యకు సహకరించాలని కోరారని అధికారం చేపట్టిన తర్వాత ప్రొఫెషనల్ కోర్సులకు వడ్డీలేని రుణాలు అందజేస్తామన్నారు. జగన్‌ను చూస్తే బిల్డప్ బాబాయ్ గుర్తుకు వస్తారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. జగన్ చేసిన మంచి పనులు చెప్పాలే కానీ చంద్రబాబు, పవన్‌ల జపం చేస్తున్నారని దుయ్యబట్టారు. జగన్ నిద్రపోయే టప్పుడు చంద్రబాబు నాయు డు కలలోకి వస్తాడేమోనని చురకలంటించారు. జగన్‌ను చూస్తే కోడి కత్తి, బాబాయ్ హత్య, తల్లి చెల్లిని తరిమేసిన విషయం గుర్తుకు వస్తాయ న్నారు. డెవలప్‌మెంట్ స్పెల్లింగ్ తెలుసా జగన్ అని ఎద్దేవా చేశారు. జగన్‌మోహ న్‌రెడ్డి చెడ్డి వేసుకున్న సమయంలో ప్రపంచానికి అభివృద్ధి చూపిన చంద్రబాబు చూపించాడని గుర్తు చేశారు. కరువు ప్రాంతమైన అనంతపురం జిల్లాకు పరిశ్రమలు తీసుకొచ్చామని, కియా పరిశ్రమ ద్వారా 50వేల ఉద్యోగాలు కల్పించిన విషయాన్ని అందరూ గుర్తు పెట్టుకోవాలీఇ్సన అవసరం ఉందన్నారు. జగన్ కటింగ్.. ఫిటింగ్ మాస్టర్ అని ఒక చేత్తో ఇచ్చి మరో చేత్తో లాగేసుకుంటున్నాడన్నారు. ఏడు సార్లు కరెంట్, మూడు సార్లు ఆర్టిసి చార్జీ లు పెంచేసి ప్రజలపై పెనుభారం మోపారన్నారు. అన్నా క్యాంటిన్ కట్, ఆరు లక్షల వృద్ధుల పెన్షన్ కట్, వంద సంక్షేమ పథకాలను సైకో జగన్‌మోహన్‌రెడ్డి కట్ చేశారని, తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. టిడిపి పార్టీ అధికారం చేపట్టిన తర్వాత ఆరు గ్యారెంటీలను అమలు పరుస్తారని 20 లక్షల ఉద్యోగాలను కల్పిస్తామన్నారు. అన్నదాతను ఆదుకున్నది టిడిపి అని తెలిపారు. వేలాది మంది బిసిలపై అక్రమ కేసులు బనాయించారని, 300 మందిని కిరాతకంగా చంపేశారని ఆవేదన వ్యక్తం చేశారు. బిసిలకు సంబంధించిన 30 సంక్షేమ కార్యక్రమాలను రద్దు చేశారన్నారు. సబ్‌ప్లాన్ నిధులను పక్కదారికి మళ్లించారని విమర్శించారు. వైకా పా ప్రభు త్వంలో బిసిలు అన్ని రకాలుగా మోసపోయారని టిడిపి అధికారం చేపట్టిన తర్వాత 50 ఏళ్లకే పెన్షన్, రక్షణ చట్టం తీసుకొస్తామన్నారు. ఒక లక్ష 90వేల మంది రైతులకు సబ్సిడి డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను అందజేశామని, రైతన్నలకు ఇన్‌పుట్ సబ్సిడి ఇన్సు రెన్స్ అన్నదాత పథకం ద్వారా ఆదుకున్నామన్నారు. జగన్‌ది దరిద్రపు పాల న అని సాగునీరు అందజేయలేని పరిస్థితుల్లో వైసీపీ ప్రభుత్వం ఉందన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలోనే కదిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామని, వైకాపా ఒక్క పరిశ్రమ అయినా తీసుకొచ్చారా అని సూటిగా ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే అవినీతిలో పోటీ పడుతారని విమర్శించారు. టిడిపి, జనసే న పార్టీ అభ్యర్థులు గెలిపించుకోవాల్సిన అవసరం మీ అందరిపై ఉంద న్నారు. నియోజ కవర్గానికి పరిశ్రమలు తీసుకొచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలి పారు. ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే టిడ్కో గృహాలను పూర్తి చేసి గృహ ప్రవేశం చేస్తామని తెలిపారు. ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటామని, నాపైన 22 అక్రమ కేసులు బనాయించారని ఆరోప ించారు. రెండు నెలలు ఆగండి వడ్డీతో సహా చెల్లిస్తామని అధికార పార్టీ నాయకులకు హెచ్చరించారు. రెడ్ బుక్ చూస్తే వైకాపాకు తడిసిపోతుందన్నారు. చేయని తప్పుకు చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి జైల్లో నిర్బంధించారని, చిల్లర కేసులకు బయపడే ప్రసక్తే లేదన్నారు. జనసేన అది నేత పవన్ కళ్యాణ్ తమకు అండగా నిలబడ్డారన్నారు. వైకాపా ప్రభుత్వాన్ని తరిమికొట్టాల్సిన సమయం ఆసన్న మైందని, మన లక్ష్యం ఒక్కటే సైకో పోవాలి, సైకిల్ రావాలి అన్న నినాదంతో ముందుకెళ్లి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకొచ్చే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్, జిల్లా అధ్యక్షులు బికె. పార్థసారథి, ఎమ్మెల్సీ భూమి రెడ్డి రాంగో పాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తార్లు చాంద్‌బాషా, కడప జిల్లా టిడిపి అధ్యక్షు లు శ్రీనివాస్‌రెడ్డి, కంబా లపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి జయచంద్రారెడ్డి తెలుగు దేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు బ్లూమూన్ విద్యా సంస్థల అధినేత శివశంకర్, భైరవ ప్రసాద్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల శంకరా వంలో మాట్లాడు తున్న టిడిపి జాతీ య ప్రధాన కార్యదర్శి నారాలోకేష్

సమావేశానికి హాజరైన టిడిపి శ్రేణులు

రాక్షస పాలనకు చరమగీతం పాడుదాం

- జిల్లాకు మంచి చేసిన నాయకుడు చంద్రబాబు - వేలాది మంది కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించారు - ఎన్నికల్లో శాస్త్రీయ పద్ధతులను అలవర్చుకోవాలి - నాయకుడు శాశ్వతం కాదు.. పార్టీ శాశ్వతం - ఎన్నికల్లో ఏమరపాటు వద్దు అప్రమత్తంగా ఉండాలి - టిడిపి పార్టీని అధికారంలోకి తీసుకురావాలి - ఎన్నికల శంకరావంలో ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్

కదిరి, మార్చి 8 ప్రభాతవార్త

నాలుగు సంవత్సరాల 8 నెలల పాలనలో వైకాపా అరాచకాలు మితిమీరి పోయాయని రాక్షస పాలనకు చమరగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం ఎన్నికల శంకరావంలో ఆయన మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పార్టీ కోసం కష్టపడ్డారని నాలుగు సంవత్స రాల 8 నెలల కాలం అయింది. ప్రతిపక్షంలో ఉన్నామని టిడిపి గెలుస్తుందన్న స్థాయికి కార్యకర్తలు తీసుకొచ్చారని హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమాన్ని విస్మరించి అరాచకమైన పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేశారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు మానస పుత్రిక హంద్రీనీవాను పూర్తి చేసి కృష్ణ జలాలను తీసుకొచ్చిన ఘనత చంద్రబాబునాయుడుకే దక్కుతుం దన్నారు. కియా పరిశ్రమను అనంతపురం జిల్లాకు తీసుకొచ్చి ఉపాధి అవకాశాలు చంద్రబాబు నాయుడు కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ ప్రాంతానికి ఇన్ని రకాలుగా దోహద పడిన చంద్రబాబును మళ్లీ గెలిపిం చుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పార్టీకి పూర్వ వైభవం తీసుకురాకుంటే చరిత్రహీనులుగా మారుతామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కరువు జిల్లాకు మంచి చేసిన నాయకుడు చంద్రబాబు నాయుడు అన్నారు. నియోజకవర్గంలో పరిస్థితులు తీసుకుంటే మహిళలను రోడ్డుపైన పోలీసు అధికారి లాఠీ చార్జ్ చేశారని మనస్సులో చెప్పలేనంత బాధ ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తనతోపాటు వేలాది మంది టిడిపి కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించారని, వాటన్నింటినీ ఎదుర్కొని నిలబడ్డామన్నారు. గతంలో ఎన్నికలు నిర్వహించ నిర్వహించుకోవడంతో విఫలమయ్యామని, ఈ ఎ న్నికల్లో శాస్త్రీయ పద్ధతులను అలవర్చు కోవాలి, ఆశలను పెట్టుకోవా లని కార్యకర్తలకు సూచించారు. ఎన్నికల్లో సాంకేతికత భాగమని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. నాయకుడు శాశ్వతం కాదు.. పార్టీ శాశ్వతం అని పోరా టం ఆఖరి దశకు చేరుకున్నామని ఎన్నికల్లో ఏమరపాటు వద్దు.. అప్ర మత్తంగా ఉండాలని సూచించారు. ఎన్నికల ముందు వారం రోజులు జాగ్రత్తగా ఉండాలని కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. మండుటెండను లెక్క చేయకుండా మీరు చూపుతున్న ఆదరాభిమానాలు జీవితాంతం గుర్తిండి పోతాయన్నారు. టిడిపిని అధికారంలోకి తీసుకుని రావడానికి సైనికుళ్లా పని చేయాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

మాట్లాడుతున్న టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్

రాష్ట్రం మొత్తం అభివృద్ధి, సంక్షేమ పాలన

- కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా పథకాలు - రూ.70 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన - పనులను ప్రారంభించిన ఉరవకొండ వైసీపీ నేత విశ్వేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే శంకర్‌నారాయణ

కూడేరు, మార్చి 8 ప్రభాతవార్త

స్థానిక మండల పరిధిలోని పి.నారాయణపురం గ్రామంలో ఎస్సీ కాలనికు పోయే దారి చాలా అధ్వానంగా ఉన్న రోడ్డుని శుక్రవారం సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో సంక్షేమం, అభివృద్ధితో కూడిన సుపరిపాలన సాగుతోందని ఉరవకొండ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్‌రెడ్డి, అనంతపురం పార్లమెంట్ సమన్వయ కర్త వై.శంకరనారాయణ అన్నారు. కూడేరు మండలంలోని పి.నారాయణపురం గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణం కొరకు 70 లక్షల వ్యయంతో చేపట్టిన పనులకు శుక్రవారం ఉరవకొండ నియోజకవర్గ సమన్వయ కర్త విశ్వేశ్వర్‌రెడ్డి, శంకర్‌నారాయణలు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఉరవకొండ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి రోడ్డు, డ్రైనేజీలు, కల్వర్టులు నిర్మింపనట్లు తెలిపారు. మరోవైపు సచివాలయ, వాలెంటీర్ వ్యవస్థ ఏర్పాటు చేసి కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపిపి నారాయణరెడ్డి, గ్రామసర్పంచు హనుమంతరెడి ,డ పార్టీ మండల అధ్యక్షులు బైరెడ్డి రామచంద్రారెడ్డి, అగ్రిగోల్డ్ చైర్మన్ నిర్మలమ్మ, మం డల జనరల్ సెక్రెటరీ తోపు దుర్తి రామాంజినేయులు, వైస్ ఎంపిపి సుబ్బమ్మ, పార్టీ నాయకులు తు ప్పటి హరీష్, యూత్ మండల కన్వీనర్ చంద్రశేఖర్, సుబ్బర ఎర్రిస్వామి, గోవిందరెడ్డి, ఈశ్వరరెడ్డి, ఎర్రిస్వామిరెడ్డి, సుబ్బర శ్రీధర్, హరి, శివ, మాజీ ఎంపిటిసి రామాం జినేయులు, మురళీ, కమ్మే రామా ంజినేయులు, కుమ్మతి ముత్యాలురె డ్డి , మాధవరెడ్డి, కమ్మూరు సర్పంచు చిన్న రంగారెడ్డి, నాగరాజు, ఓబుళమ్మ, ఎంపిటిసి పద్మావతి, బోయ నరేష్, ఎంఎం హల్లి ఎర్రిస్వామి, ఆదినారాయణ, బొమ్మయ్య, శీనా, రామాంజినేయులు ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు శంకర్‌నాయక్, రమేష్‌నాయక్, ఎర్రనాగప్ప, చంద్రనాయక్, శంకర్‌రెడ్డి, హరినాథరెడ్డి, దేవేంద్ర లాలెప్ప, సిద్దారెడ్డి, జయప్ప, ఆంజినేయ, భార్గవ్, మర్రిస్వామి, నాగేష్, నాగార్జున, తిమ్మారెడ్డి, సూర్య నారాయణ రెడ్డి, భాస్కర్‌రెడ్డి, శంకరయ్య, గురునాథరెడ్డి, వడ్డే రామన్న, బయ పురెడ్డి, చినకోండప్ప, శ్రీనివాసులు, మంజునాథ్‌రెడ్డి, సుబ్బర రామాం జినేయులు, ధనుంజయ, శివ, శ్రీరామ్, కామ్మే రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

భూమి పూజల్లో పాల్గొన్న విశ్వేశ్వర్‌రెడ్డి, శంకర్‌నారాయణ

మహిళా అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు

అనంతపురం, మార్చి 8 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్రంలో మహిళా అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళా పక్షపాతి అనికొనియాడారు. శుక్రవారం 33వ డివిజన్ నాయక్‌నగర్ సచివాలయం వద్ద మహిళా కమ్యునిటీ హాల్‌ను ప్రారంభి ంచారు. కార్పోరేటర్ సాకే చంద్రశేఖర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే అనంత మాట్లాడుతూ.. ముందుగా మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కుటుంబం, సమాజ పురోగతి లోమహిళల పాత్ర గురించి వివరించారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక సంక్షేమ పథకాలను మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్దిదారులకే అందిస్తున్నామన్నారు. సంక్షేమ పథకాలన్నీ మహిళలకే అందిస్తున్నట్లు చెప్పారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా ఇన్ని సంక్షేమ పథకాలు వచ్చేవా..? అని ప్రశ్నించారు. పేదలకు మంచి చేయడం టిడిపి, బిజెపి, జనసేన నాయకులు ఇష్టం లేదన్నారు. అందుకే ప్రజలకు మంచి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్న ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని, ఈ ప్రభుత్వాన్ని నిత్యం విమర్శలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్‌మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, కార్పోరేటర్ సైపుల్లా బేగ్, మార్కెట్‌యార్డు డైరెక్టర్ శోభ, ఆర్‌పిలు లక్ష్మిదేవి, గంగాదేవి, వార్డు కన్వీనర్ అంజలి, వైసీపీ నేతలు ఉష, అంజి, లింగమయ్య, ఆర్య, గురు తేజ, విజయ్, చక్రవర్తి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా కమ్యునిటీ హాల్‌ను ప్రారంభిస్తున్న దృశ్యాలు

రక్తపు మరకలు ఎవరికి అంటాయి.. ఎవరు కేసుల్లో ఉన్నారు

-మీ స్వార్థం కోసం ఎంతో మందిని బలి పశువులుగా చేశారు - రాప్తాడు మండలం జి.కొత్తపల్లిలో వైసీపీ నుంచిటిడిపిలోకి చేరికలు - సూపర్ సిక్స్ పథకాల ప్రచార కార్యక్రమంలో మాజీ మంత్రి పరిటాల సునీత

రాప్తాడు, మార్చి 8 ప్రభాతవార్త

మీ స్వార్థ ప్రయోజనాల కోసం కక్షలు కార్పణ్యాలు సృష్టించి, ఎంతో మందిని బలి పశువులుగా మార్చారని ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డిపై మాజీ మంత్రి పరిటాల సునీత విమర్శించారు. రక్తపు మరకలు ఎవరికి అంటుకున్నాయో జిల్లా ప్రజలకు బాగా తెలుసని అన్నారు. రాప్తాడు మండలం జి.కొత్తపల్లి గ్రామంలో ఆమె బాబు సూపర్ సిక్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్తూ బాబు సూపర్‌సిక్స్ పథకాలకు సంబంధించి కరపత్రాలను పంపిణీ చేస్తూ ముందుకు సాగారు. అలాగే ఆ పథకాల వలన కలిగే లబ్ది గురించి కూడా వివరించారు. మరోవైపు బిసి డిక్లరేషన్ అంశాలను కూడా వివరించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లా డుతూ.. రాప్తాడులో అభివృద్ధి చేయడం మానేసి నిత్యం దందాలు భూకబ్జాలలో ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డితోపాటు ఆయన సోదరులు ఉన్నారని విమర్శించారు. తాము ఏదైనా మాట్లాడితే కుటుంబ చరిత్రల గురించి వక్రీకరిస్తూ మాట్లాడటం అలవాటైందని సునీత ఫైర్ అయ్యారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతనే రాప్తాడు నియోజకవర్గంలో నీరు పారిందన్న విషయం మర్చి పోవద్దన్నారు.

పైగా అది మీ గొప్పగా చెప్పుకో వడం సిగ్గు చేటు అన్నారు.

జి.కొత్తపల్లి గ్రామంలో భారీగా వైసీపీ నుంచి టిడిపిలోకి చేరికలు : పరిటాల సునీత గ్రామంలో పర్యటన సందర్భంగా పలువురు వైకాపా ముఖ్య నాయ కులు టిడిపిలో చేరారు. మాజీ సర్పంచు పెద్ద పుల్లారెడ్డి, మాజీ సర్పంచు మోహన్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, బాలకృష్ణారెడ్డి, కేశవాచారి, బాబయ్య, భాస్కర్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, శివారెడ్డిలతోపాటు దాదాపు 25 కుటుంబాలు చేరాయి. వీరికి పరిటాల సునీత కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు.

మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాలసునీత

పార్టీలో చేరిన వారితో పరిటాల సునీత

ఇదెక్కడి అన్యాయం..! - అక్కడ భూములు ఆక్రమించుకుంది తెలుగుదేశం పార్టీ వాళ్లు

- ఇందులో మాకు సంబంధించిన వాళ్లు ఎవరున్నారు.. - మరి ఇంత అన్యాయంగా రాతలు రాయడం ఏంటి.. - రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

అనంతపురం, మార్చి 8 ప్రభాతవార్త బ్యూరో

రాప్తాడు మండలం ప్రసన్నాయనపల్లి సీమపంలో గుడిసెలు వేసుకున్న వారిపై ఎమ్మెల్యేతోపుదుర్తి ప్రకాస్‌రెడ్డి అనుచరులు దాడులు చేసి గుడిసెలు తగలబెట్టారని ఒక పత్రికలో రాశారని, ఇదెక్కడి అన్యాయం అని, మాకు ఏమి సంబంధం ఉంది అని, అనవసరంగా బురద జల్లేందుకు తప్పుడు కథనాలు రాస్తారా..? అంటూ రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాస్‌రెడ్డి మండిపడ్డారు. శుక్రవారం అనంతపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రసన్నాయనపల్లి పంచాయితీకి సంబం ధించి బీడుభూమిలో ఇతర ప్రాంతాలకు చెందిన కొంత మంది రెండు రోజుల కిందట గుడిసెలు వేసుకునే ప్రయత్నం చేశారు అనిచెప్పారు. ఈ భూమి తెలుగుదేశంపరాశ్టుకి చెందిన హోటల్ శీనా, ఉప్పర శీనా మరికొంత మంది స్వాధీనంలో ఉంది అన్నారు. వాస్తవానికి ఇది వంక పోరంబోకు. ఈ వంక పోరంబోకులో మాజీ మంత్రి పరిటాల సునీత ఆధ్వర్యంలో టిడిపి ప్రభుత్వంలో పట్టాలు ఇప్పించింది. ఇది చెల్లని పట్టాలు, కేవలం మసిపూసి మారెడు కాయ చేసిన చందంగా పట్టాలిప్పించింది. తప్ప అవిచెల్లని కాగితాలు అని బాధజతులందరూ పోలీసులను ఆశ్రయించారు అని ఎమ్మెల్యే వివరించారు. తమ భూముల్లో ఎవరో గుడిసెలు వేసుకుంటున్నా రంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు రెవెన్యూ అధికారులను సంప్రదించగా వారు విచారణలో అది వంకపోరంబోకు అని తేలింది. ఈ క్రమంలో హోటల్ శీన, ఉప్పర శీనా మరికొంతమంది రాత్రిపోయి అక్కడ గుడిసెలు వేసుకున్న వారిపై దాడులు చేసి, గుడిసెలకు నిప్పు పెట్టారు. పోలీసులు విచారణ చేపట్టి ఎఫ్ఐఆర్ నమోదు చేశారు అని ఎమ్మెల్యే వెల్లడించారు. ప్రముక పత్రిక బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిందిపోయి కేవలం ఒక పార్టీకి కొమ్ము కాసేలా రాతలు రాయడం దుర్మార్గమన్నారు. తోపుదుర్తి అనుచరులు దాడులు చేశాంటూ గుడిసెలు తగలబె ట్టాంటూ కథనాలు రాశార న్నారు. ఒక టివిలో ప్రసారం చేసిందన్నారు. అక్కడ భూములు ఆక్రమించుకుంది తెలుగుదేశం పార్టీ వాళ్లు, వాటిల్లో గుడిసెలు వేసుకోవాలని చూసింది వివేకానం దరెడ్డిని చంపినవాళ్లు.. ఇందులో మాకు సంబంధించిన వాళ్లు ఎవరున్నారు. ఎన్నికల్లో దోపిడీదారులు, ఖూనీ కోరులను గెలిపించాలనే ఉద్దేశ్యంతో ఇలాం టికథనాలు రాస్తున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. ఎన్నికల సమీపిస్తున్న సమయంలో కొందరు కులాల పేరుతో ప్రభుత్వాన్ని బ్లాక్ మెయిల్ చేసే కార్యక్రమాలకుపాల్పడుతున్నారని వెల్లడించారు.

జిల్లా ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు : ఉమ్మడి జిల్లాలోని మహిళా మణులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు., నియోజకవర్గంలోని మహిళా పాడి రైతులకు నావంతుగా 20 కోట్ల రూపాయల సొంత నిధులతో అమ్మ డెయిరిని ఏర్పాటు చేశాను. ఆ ఆస్తినంతా ఫెడరేషన్ పేరిట రిజిస్ట్రేషన్ కూడా చేయించా. ఈ రోజు అమ్మ డెయిరిని వారికి అంకితం చేస్తున్నానని ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి వెల్లడించారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

జనంలో అనంత వెంకటరామిరెడ్డికి అనూహ్య స్పందన

మొదటిపేజి తరువాయి... ఆసుపత్రులకు వెళ్లి కోవిడ్ సెంటర్లకు వెళ్లి రోగులను పరామర్శించ లేకపోయారు. కోవిడ్ వైరస్ గురించి టివిలు, సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలను చూసి నేతలు, అధికారులు కూడా భయానికి గురయ్యారు. అలాంటి సమయంలో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ధైర్యంగా ముందుకు అడుగులు వేసి కోవిడ్ సెంటర్‌లోకి వెళ్లి చికిత్సపొందుతున్న బాధితులతో మాట్లాడి, వారికి అవసరమైన సదుపాయాలు అందే విధంగా చూడాలని అధికారులను, డాక్టర్లను ఆదేశించారు. ఎమ్మెల్యే అనంత వెళ్లి వచ్చిన తర్వాత జిల్లా అధికారులు కూడా కదిలారు. ఆ సమయంలో ఎమ్మెల్యే చూపిపన చొరవ ప్రజల్లో చర్చనీయాంశమైంది. ఇదే విధంగా అనంతపురం నగరంలో వరదలు వచ్చి వివిధ కాలనీల్లో నష్టం జరిగినప్పుడు ఇళ్లల్లోకి నీరు వచ్చినప్పుడు ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి స్వయంగా స్పందించి వరద బాధితులకు సహాయ, సహకారాలు అందించడంతోపాటు అధికారులతో నష్టం ఎక్కువ జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. మురికి వాడల్లో నివాసం ఉంటున్న పలు కాలనీల వాసులు అప్పట్లో ఎమ్మెల్యేను అభినందించిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఈ విధంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి నగర ప్రజలు కష్టాలకు గురైనప్పుడు స్పందించడమే కాకుండా నిత్యం వారికి అందుబాటులో ఉంటూ వారికి వచ్చిన సమస్యలను తీరుస్తూ వచ్చారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పడి నాలుగేళ్లు పూర్తి అయిన సందర్భంగా నవరత్నాల పథకాల ద్వారా ఏ ఇంటికి ఏ మేరకు లబ్ది చేకూరినదని లబ్దిదారుల వారీగా రాష్ట్ర వ్యాప్తంగా కరపత్రాలను కొట్టించారు. ఈ విధంగా కరపత్రాలను ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి సచివాలయ సిబ్బంది, వాలెంటరీల సహకారంతో ప్రభుత్వం చేసిన మేలు ఇదిమళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించండంటూ కోరడం జరిగింది. గడపగడపకు మన ప్రభుత్వం పేరుతో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి దాదాపు 8 నెలలపాటు నగరంలోని వివిధ డివిజన్లలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేసిన మేలును తెలియచెప్పడం విశేషం. ప్రస్తుతం మళ్లీ ఇప్పుడు ఇంటింటికీ తిరుగుతూ.. రాబోయే ఎన్నికల్లో వైసీపీని గెలిపించాలని అనంత వెంక